నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 16, డిసెంబర్ 2024 16 పేజీలు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



14లో...

# గాడిలో పడేనా.. బడి

- ప్రభుత్వ పాఠశాలలపై కోల్పోతున్న విశ్వాసం
- ప్రైవేటు వైపే ఆసక్తి కనబర్చుతున్న తల్లిదండ్రులు
- పల్లెల్లో మూతపడుతున్న పాఠశాలలు
- సంస్కరణల వైపు పాలకులు అడుగులు వేయాల్సిందే

2లో..

భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త: విద్యా వ్యవస్థలో ప్రభుత్వం సమూల మార్పుల వైపు అడుగులు వేస్తుంటే.. క్షేత్ర స్థాయిలో మాత్రం భిన్నమైన వాతావరణం కనబడుతోంది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించి ఉత్తమ ఫలితాలను సాధించేందుకు రూ.కోట్లు వెచ్చించి విద్యా వ్యవస్థను బలోపేతానికి అడుగులు వేస్తోంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ క్షేత్ర స్థాయిలో ప్రైవేటు పాఠశాలల మోజులపై విద్యార్థుల తల్లిదండ్రులకు అపోహలు తొలగించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని సంక్షేమ అభివృద్ధి పనులు కేటాయించినా బూడిదలో పోసిన పన్నీరు అన్న చందంగా మిగిలిపోతుంది.




## కార్పోరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టుపెడుతున్న మోడీ

**దేశ భవిష్యత్తు కోసం పోరాడేది కమ్యూనిస్టులే**
**సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు**

16లో..

**యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం 3వ జిల్లా మహాసభలు ప్రారంభం**

చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు కోసం పోరాడేది ఒక్క కమ్యూనిస్టులేనని, కార్పోరేట్ భక్తులకు దేశ ప్రతిష్టను తాకట్టుపెడుతున్న మోడీ విధానాలపై సీపీఎం నిరంతర పోరాటాలను నిర్వహిస్తుందని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం జిల్లా మూడో మహాసభల సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అధ్యక్షతన ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించిన సీపీఎం భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

# పన్ను ఎగవేత దారులపై ఫోకస్

2లో



- సర్వేతో బయటపడ్డ వ్యత్యాసం
- వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ అధికారులు
- సమగ్ర సమాచారం యాప్‌లో నమోదు పరిశీలన తర్వాత పన్ను వసూలుకు చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట): మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేపట్టాలంటే ఆదాయ వనరులు సమకూర్చుకోవాలి.

## గ్రూప్2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 15: మిర్యాలగూడ పట్టణాలలో ఏర్పాటు చేసిన (87 ) కేంద్రాలలో గ్రూప్ 2 పరీక్షలు జరిగాయి. పరీక్షలు ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లోని మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



16లో...






# గాడిలో పడేనా.. బడి

మొదటి పేజీ తరువాయి..

గ్రామీణ ప్రాంతాల్లో కటిక పేదరికంలో మగ్గుతున్న పల్లె ప్రజానికానికి నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలన్న బృహత్కర లక్ష్యంతో సర్కారు బడుల రూపు రేఖలు మార్చేందుకు ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాలల కింద రూ.కోట్ల నిధులు మంజూరు చేయడంతో పాటు ఏళ్ల తరబడి నుంచి పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పచ్చ జెండా ఊపింది. అయినా క్షేత్ర స్థాయిలో మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనపై రోజు రోజుకు విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వాసం కోల్పోయేలా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గారడి చేస్తున్నాయి. ఫలితంగా పాఠశాలల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు ఉండే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు పరిస్థితులు దాపురించాయి. ఇటీవల ఎన్ని మౌళిక సదుపాయాలు కల్పించినా.. కొత్త ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టినా విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొన్న అపోహలను తొలగించకపోతుండటంతో ఏళ్లమీద లెక్కపెట్టే విద్యార్థులు ఉన్న పాఠశాలల నుంచి కొద్ది మంది విద్యార్థులు సైతం ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోతుండటం.. విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3210 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో రెండు లక్షల పదకొండు వేల తొమ్మిది మంది విద్యార్థులు ఉన్నట్లు విద్యాశాఖ గణాంకాలు వెల్లడించాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమి, 70 ప్రాథమికోన్నత, 171 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా వాటి పరిధిలో సుమారుగా యాభై ఐదు వేల రెండు వందల నాలుగు విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. రూ.వందల కోట్లతో మౌళిక సదుపాయాలను



కల్పించేందుకు అడుగులు వేసినా, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసినా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడానికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో గుర్తించేందుకు ప్రభుత్వం సత్వరం మేల్కొనకపోతే మరికొద్ది రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల నిర్వాహణ ఉనికికే పెను ప్రమాదం దాపురించే వాతావరణం కన్పిస్తుంది. ఇప్పటికే ఏళ్ల మీద లెక్కపెట్టే విద్యార్థులు ఉండటం.. సదరు పాఠశాలల్లో ఏకోపాధ్యాయ విద్యాబోధన చేయాల్సిన దుస్థితి నెలకొనడంతో గంప గుత్తగా పాఠాలు బోధిస్తున్న సంఘటనలు చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు చేర్పిస్తున్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని నూనెగూడెం ప్రాథమిక పాఠశాలే నిదర్శనం. ఈ పాఠశాల ప్రభుత్వ పాఠశాలల మూత పడుతుందన్నగానికి ఒక ముచ్చటునక మాత్రమే. ఇప్పటికైనా అటు పాలకులు, ఇటు అధికార యంత్రాంగం, మేధావి వర్గం ముందుచూపుతో ప్రభుత్వ పాఠశాలలపై ఆదరణ కోల్పోతున్న క్షేత్ర స్థాయి పరిస్థితులపై అధ్యయనాలు చేపట్టి కార్పోరేట్ స్థాయిలో మౌళిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## మండలంలో జోరుగా..

# మట్టి దందా

**మాడుగులపల్లి, డిసెంబర్ 15 ప్రభాత వార్త :**

ప్రభుత్వ, ప్రయివేటు భూమికైన, అనుమతులు తప్పనిసరి కానీ,



మాడుగులపల్లి మండలంలో అవేమి పట్టనట్లు రెండు రోజులు వరుస సెలవులు రావడంతో, అదే అదునుగా, అక్రమార్కులు జోరుగా మట్టి దందా చేస్తున్నట్లు, రెండు రోజులుగా ఒక జెసిబి, 3 టిప్పర్లతో మట్టిని తరలిస్తూ టిప్పుకు 3000 నుండి 5000 రూపాయలకు అమ్ముకుంటున్నట్లు, ప్రభుత్వ అదయానికి గండి కొడుతూ రాత్రి, పగలు తేడాలేకుండా రోడ్లపై గుంతలు, దుమ్ము దూళి పడుతుండడంతో ప్రజలు ఎంత చెప్పిన వినకుండా ప్రజల మాటలు పెడచేవిన పెడుతూ దళారులు రెచ్చిపోతుండడంతో వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని గ్రామస్థులు తెలిపారు.

# చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలి

**-చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్**

**-మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందచేసిన చెరకు రైతు సంఘం నాయకులు**

***నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:***

రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలని తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేసారు. యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి రైతులకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత షుగర్ రికవరి విధానం ఆధారంగానే నిర్ణయించాలని ఆయన చెప్పారు. చెరకు రైతుల సమస్యల పరిష్కారం విషయమై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కల్సి వినతిపత్రం అందచేసినట్లు ఆసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చా నర్సింహారావు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో చెరకు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో చెరకు పంట సాగు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు. చెరకు పంట సాగును మరింతగా పెంచేందుకు ప్రభుత్వం చెరకు రైతులకు తగిన విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. రాష్ట్రంలో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తుల వలన రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల ఆదాయం పొందుతుందని ఇందులో 20శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం క్రింద బోనస్‌గా చెల్లించాలని ఆయన చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై స్పందించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటశాఖ పరిధిలో ఉందని చెప్పారు. అయినా, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు తాతా భాస్కర్‌రావు, రచ్చా నర్సింహారావు, యలమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఎగవేత దారులపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వము మంజూరు చేసే ఆర్థిక వనరులే కాకుండా మున్సిపాలిటీల పరిధిలో కూడా అధికారులు, పాలకవర్గము ఆదాయ వనరులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో అభివృద్ధి పనులు వెనుక పట్టు పట్టే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే మున్సిపాలిటీలలో పన్ను ఎగవేతదారులపై అధికారులు ఫోకస్ పెట్టారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు నిర్వహిస్తున్న సర్వేలో వ్యత్యాసాలు బయటపడ్డాయి. కొందరు ఇళ్లలోనే దుకాణాలను పెట్టుకొని నడుపుతున్నారు. ఇల్లు మాత్రమే లెక్కలోకి వస్తుంది. దుకాణాలు మాత్రం రావడం లేదు. దీంతో పన్ను చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు ఇంటింటి సర్వే చేపట్టగా ఉన్న ఇళ్లకు వాస్తవంగా ఉన్న వాటికి ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. ఎలాగైనా సరే పూర్తి సమాచారాన్ని సేకరించి ఈ యాప్ లో నమోదు చేసి ఆ తర్వాత పన్ను వసూలు చేయాలని నిర్ణయానికి మునిసిపల్ అధికారులు వచ్చారు. మున్సిపాలిటీలలో కొందరు ఒక అంతస్తుకు అనుమతి తీసుకొని రెండు మూడు అంతస్తులు కూడా నిర్మించారు. ఇల్లు, దుకాణము ఒకే చోట నిర్వహిస్తున్న నేపథ్యంలో గుర్తించి పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు ఫోకస్ పెట్టారు. ముందుగా నోటీసులు కూడా జారీ చేసి ఆ తర్వాత వారి నుండి పన్ను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీలలో అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇంటింటి సర్వే చేస్తున్నారు. దుకాణాల కొలతలను కూడా తీస్తున్నారు. ఆన్లైన్ లో వ్యాపార లైసెన్సులు ఇవ్వడంతో పాటు పన్ను విధించి సంబంధిత పత్రాలను వారికి అందజేస్తున్నారు. సర్వే తో వ్యత్యాసాలు పెద్ద మొత్తంలో కనిపించడంతో అధికారులు మాత్రం పూర్తి లెక్కలు సేకరిస్తున్నారు. ఒక అంతస్తుకు పర్మిషన్ తీసుకొని రెండు మూడు అంతస్తులు నిర్మించుకున్న వారి వివరాలు సేకరించి ఇక వారి నుండి పన్నులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ప్లాట్ విస్తీర్ణము ఎంత మేరకు గృహాలను నిర్మించారు ఖాళీ స్థలం ఏ మేరకు ఉంది ఇంటి యజమాని పేరు, నంబరు, కాలనీ పేరు తదితర వివరాలను మున్సిపల్ అధికారులు భువన్ యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు. వివరాలు సిడిఎంఏ నుంచి ఆర్ ఐ లాగిన్ లోకి అక్కడ నుంచి కమిషనర్ లాగిన్ లోకి వెళ్తున్నాయి. కమిషనర్ పరిశీలన అనంతరం పన్నులు వసూలు చేయనున్నట్లు సమాచారం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీలో 30,755 గృహాలు ఉండగా వాణిజ్య దుకాణాలు 1,673 ఉన్నాయి. నివాసంలోనే దుకాణాలు 2,896 ఉన్నాయి. కోదాడ మున్సిపాలిటీలో 15,511 నివాస గృహాలు 683 వాణిజ్య దుకాణాలు 906 నివాస గృహాలు లోనే దుకాణాలు ఉన్నాయి. హుజూర్నగర్ మున్సిపాలిటీలో7,382 గృహాలు ఉన్నాయి. 526 వాణిజ్య దుకాణాలు 399 దుకాణాలు నివాసాల్లోనే ఉన్నాయి. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నివాస గృహాలు 3,521 ఉన్నాయి. వాణిజ్య దుకాణాలు 320 ఉండగా 82 దుకాణాలు నివాసాల్లోనే ఉన్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 5,966 నివాస గృహాలు ఉన్నాయి. 840 వాణిజ్య దుకాణాలు ఉండగా 340 దుకాణాలు నివాస గృహాలలోనే ఉన్నాయి. ఈ లెక్కలన్నీ అధికారుల సర్వేలో బయటపడ్డాయి. వ్యత్యాసాలు కనిపించడంతో చర్యలకు దిగుతున్నారు. సర్వేకు సంబంధించి పూర్తి వివరాలను నివేదికలను సంబంధిత ఉన్నత అధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు అంటున్నారు. రాష్ట్ర బడ్జెట్ అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో మున్సిపాలిటీలకు ఇంతకుముందు మాదిరిగా నిధులు అభివృద్ధి పనులకు కేటాయించే పరిస్థితి లేకుండా పోయింది. తక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఆదాయ వనరులు సమకూర్చుకునే నిమిత్తం కుటుంబ సర్వే ద్వారా బయటపడ్డ పన్ను చెల్లించని దుకాణదారులకు తెలియపరిచే పన్ను రూపంలో ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

### ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

**కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని పలువురు వైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం, అవోపా, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని ప్రధాన రహదారిపై గల పాత ఎంపీడీవో ఆఫీస్, ప్రధాన రహదారులపై గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదన్నట్టుగా వైశ్య జాతికి చెందిన పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తృణప్రాయంగా తన ప్రాణాలను అర్పించిన మహనీయుడన్నారు ఆశయాన్ని సాధించేందుకు పట్టుదలగా కృషి చేస్తే సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అన్నారు నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడుస్తూ సమాజ హితం కోసం తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు అదేవిధంగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించడం హర్షనీయమన్నారు ఈ సందర్భంగా సంఘాల తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమర్రి నారాయణరావు గరినే శ్రీధర్ తెల్లాకుల వెంకటేశ్వర్లు పైడిమర్రి వెంకట్ నారాయణ రాయపూడి వెంకట్ నారాయణ ఇరుకుల్ల చెన్నకేశవరావు వందిరి సత్యనారాయణ యాద సుధాకర్ వంగవీటి గురునాథం గాదంశెట్టి శ్రీనివాసరావు గరిడేపల్లి లక్ష్మణ రావు ఇమ్మడి అనంత చక్రవర్తి బెలిదే భరత్ కుమార్ వంగవీటి భరత్ చంద్ర నాగఆకిల్ ఒరుగంటి పాండు నీలా సత్యనారాయణ పైడిమర్రి సతీష్ కుమార్ వెంపటి ప్రసాద్ మేళ్లచెరువు కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# జీపీ కార్మికుల బకాయిలను చెల్లించాలి

### ఈ నెల 17న చలో హైదరాబాద్ సభ విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ

**అనంతగిరి డిసెంబర్ 15 ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానంతో విడదీసి వెట్టి చాకిరి చేస్తున్న జీవోను తక్షణం రద్దు చేసి పెండింగ్ బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షులు దేగ హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు, రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని జిల్లాలో పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వానికి వేతనాల బకాయిపై అనేకమార్లు విన్న వించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 40ఏండ్లుగా పని చేస్తున్నప్పటికీ పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నెమ్మది ఉపేందర్,కష్టాల ఏసన్న,కుక్కల కిరణ్, కోకల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు



# తల్లిదండ్రుల వద్దకు రెండో రోజు కూడా వల్లాల పాఠశాల ఆదర్శ గురువులు



*శాలిగౌరారం ప్రభాతవార్త డిసెంబర్ 15*

తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విద్యార్థుల చదువు గురించి ఆరా తీసే "స్టడీ డ్రైవ్" అనే ఒక ఎజెండాతో ఈ రోజు ఆదివారం రెండో సెలవు దినం కూడా ఆదర్శ ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ మరియు కుక్కడపు శ్రీనివాసులు శాలిగౌరారం, తిరుమలరాయి గూడెం, పాపురాల గూడెం గ్రామాల 6 నుండి 10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లల చదువు గురించి కొన్ని మెళకువలను తెలియజేశారు. ఇంటివద్ద కూడా విద్యార్థులు తమవిలువైన సమయాన్ని చదువుకు కేటాయించి ఎలా పరీక్షల కోసం ప్రిపేరవ్వాలో కూడా ఈ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఇలా ఉపాధ్యాయులు పిల్లలు చదువు గురించి ఇళ్లకు వచ్చి ఆరా తీయటం చాలా బాగుందని,విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల బాగోగులు తల్లిదండ్రులతో చర్చించడం ఈ టీచర్లు చేస్తున్న గొప్ప కృషి అని...ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ మరియు కుక్కడపు శ్రీనివాసులను ఆయా గ్రామాల తల్లిదండ్రులు అభినందించారు.

# నేటి నుండి ధనుర్మాస వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.*

నేటినుంచి ధనుర్మాస వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయాల్లో వేడుకల నిర్వహణకు ఏర్పాటు సిద్ధం చేశారు. నేటితో ప్రారంభ మయ్యే ధనుర్మాస వేడుకలు జనవరి 15న ముగియనున్నాయి. నడిగూడెం, సిరిపురం,రత్నవరం,వేణుగోపాలపురం, శ్రీరంగాపురం, రామాపురం తదితర గ్రామాలలో శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించనున్నారు. గోదాదేవి కి నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జనవరి 15న గోదాదేవి కళ్యాణం తో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. వేకువజామున ఆలయాల్లో భక్తులు ధనుర్మాస వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కానున్నారు. ఈ మేరకు ఆలయాలకు కమిటీల సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

# దత్తాత్రేయ ఆంజనేయ స్వామి దర్శనానికి తరలిన స్వాములు



**కొండ మల్లే పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 15**....ప్రతి యేటా మాల ధరించడం, స్వామి ఆశీస్సులు అందుకోవడం ఆనవాయితీ:హాతీరామ్ బావోజీ గురు స్వామి కొండమల్లేపల్లి మండల పరిధిలోని గణ్యా నాయక్ తండాకు చెందిన గురుస్వామి హాతీ రాం బావోజీ ఆధ్వర్యంలో దాదాపు 120 మంది స్వాములు దత్తాత్రేయ ఆంజనేయ స్వాములు గణ్యా నాయక్ తండా నుండి కొండమల్లేపల్లి పట్టణం వరకు సుమారు 6 కి. మీ లు పాద యాత్ర ద్వారా చేరుకొని అనంతరం వాహనంలో ఎత్తిపోతల దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని మాల సమర్పిస్తామని తెలిపారు.. ప్రతి సంవత్సరం ఇలా మాల ధరించి నియమ నిష్ఠలతో పూజలు చేసి స్వామి వారిని దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు....ఈ కార్యక్రమంలో బాలాజీ గురు స్వామి, బిక్కు గురు స్వామి, విక్రమ్ యుబిఐ, గోపాల్, హనుమా, శక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 15 ;*



ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధిలోని వజినేపల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి సమయంలో చోటు చేసుకుంది. ఎస్సై అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వజినేపల్లి గ్రామానికి చెందిన పాత కోటి మురళి పల్సర్ బైక్ పై తన స్నేహితులతో కలిసి వజనేపల్లి నుండి దొండపాడు వైపు వెళుతుండగా మార్గమధ్యలో దొండపాడు వైపు నుండి వజినేపల్లి వైపు వస్తున్న రఘునాథపాలెం గ్రామానికి సంబంధించిన ట్రాక్టర్ పల్సర్ బైక్ ని ఎదురుగా ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న మురళి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ..అతనితో పాటు ఉన్న మిత్రులకు గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు.. యాక్సిడెంట్ చేసిన ట్రాక్టర్ నేరం జరిగిన ప్రదేశం నుండి వెళ్లిపోయింది. మృతుని కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 15:*



అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో భారత తొలి హోంశాఖ మంత్రి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 74 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య అనంతరం దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారి జీవితం యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. కార్యక్రమంలో వేమా సత్యనారాయణ, కందుల మల్లికార్జున రావు, మల్లెల ధర్మారావు, సంకు సత్యనారయణ, కందుల రాంబాబు, కందుల విశ్వేశ్వర రావు, తిరుపతయ్య, అమ్మిశెట్టి నరసింహ రావు, శ్రీనివాస్ రావు, కందుల కళ్యాణ్,ఐలా ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 రోజుల రిసర్చ్ మెథడాలజీ కోర్సులో భాగంగా ఆదివారం భూదాన్ పోచంపల్లిలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా టై అండ్ డై కార్మికుల జవన స్థితిగతులపై అధ్యయనం చేశారు.చేనేత కారి ్మకుల అంశాలను ప్రభుత్వం ముందు ఉన్న సవాళ్ళను సంఘ ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యల అలువాల రవి, డా౹౹మిర్యాల రమేష్, డా౹౹దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వ కృషి

### సుమారు మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామా లలో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్య క్రమాలను నిర్వహించారు.గుడిబండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా 22 లక్షల రూపా యలతో నిర్మించిన నాలుగు దుకాణాలను ప్రారం భించారు. నూతనంగా నిర్మిస్తున్న గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన , గ్రామంలో కాలనీలో రోడ్డు కు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు.కాపుగల్లు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 1000 మెట్రిక్ టన్నుల గోదాం ను ఆమె ప్రారంభించారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.కాపుగల్లు నూతన మండలం కోసం కృషి చేయాలని, కాపుగల్లు గ్రామం సర్వేశ్వరీ పురం గ్రామంలో స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మృతదేహాలను రోడ్డు ప్రక్కన పూడ్చుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి మాజీ సర్పంచ్ తొండపు సతీష్ తీసుక వెళ్లారు.





గతంలో ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీలు నష్టాల్లో ఉండడంతో కోదాడలో కలిపివేసారని, వాటిని తిరిగి ఆయా గ్రామాలకు వేరువేరుగా పిఏసిఎస్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సొసైటి లు భివృద్ధి కి కృషి చేస్తానని, త్వరలోనే సొసైటీలను యధా స్థితిలో కొనసాగేలా చూస్తానని అన్నారు.సీడ్ హబ్ క్యాపిటల్ కోసం కృషి చేస్తాను అన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ 2 లక్షలు ఋణ మాఫీ ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించమని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాలలో గ్రామ సభల ద్వారా వాటిని అర్హులకు ఇచ్చే విధంగా చూస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మా నించారు. అనంతరం చిమిరియాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వ హించారు. గ్రామంలో సిసి రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్తగూడెం వెళ్లే లింకు రహదారికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావ్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,, డీసీసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పారా సీతయ్య, వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాం రెడ్డి, అమర నాయిని వెంకటేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరు సూర్యం, మదన్, జబ్బార్, ప్రసాద్, పూర్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మహా గర్జనను విజయవంతం చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.*

జనవరి 19వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో హైదరాబాదు నందు నిర్వహించే మాదిగ మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న మోతె మండలంలో చేపట్టిన బైక్ ర్యాలీ మోతె,మునగాల మండలాలలోని గ్రామాలలో మాదిగలను చైతన్య పరుస్తు ఆదివారం మండలంలోని కాగిత రామ చంద్రపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా కగిత రామ చంద్రపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 70 ఉన్నప్పటికీ మాదిగలకు నామినేటెడ్ పోస్ట్ లలో సముచిత న్యాయం జరగటం లేదని, కవులు కళాకారుల గుర్తింపులో కూడా మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు సమీక్షించి. మాదిగలకు ఇతర కులాలతోపాటు అవకాశాలు కల్పించాలని గ్రామాలలో ఉన్న డప్పు చెప్పు కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.అన్ని కులాల వృత్తిదారులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తు.మాదిగల కులవృత్తి చేస్తున్న వారికి పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదని మాదిగ కుల వృత్తిదారులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర



ముఖ్యమంత్రి నివేదికను తెప్పించుకొని అమలు చేస్తానని చెప్పిన ముఖ్య మంత్రి వర్గీకరణ అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు.వచ్చే జనవరి 19 న హైదరాబాదులో జరిగే మాదిగ మహా గర్జన సభను విజయవంతం చేయాలని చేపట్టిన బైక్ ర్యాలీని మండలంలో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు మాదిగ, నడిగూడెం మండల అధ్యక్షులు కొత్తపల్లి నరహరి మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షులు బొలెపొంగు కాశయ్య మాదిగ,నారకట్ల ప్రసాద్ మాదిగ,పిడమర్తి వెంకటనారాయణ మాదిగ అమరారావు రాజు మాదిగ,మాదిగ మహిళలు గ్రామ మాదిగ పెద్దలు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగించాలి



**మునగాల డిసెంబర్ 15 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ ఎడమకాలాపై గల లిఫ్ట్ ఎత్తిపోతల పథకాలలో ఎన్నో ఏళ్ల గా చాలీచాలని వేతనంతో వెట్టి చాకిరీ చేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు గా ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్ లను యధావిధిగా కొనసాగించాలన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని అన్నారు .వారి స్థానంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనని ప్రభుత్వం విరమించు కోవాలని అన్నారు. ఎత్తిపోతల పథకాలను నమ్ముకుని చాలీచాలని వేతనంతో ఎంతోమంది సిబ్బంది పనిచేస్తున్నారని నేడు నూతనంగా ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపడితే గతంలో పనిచేసిన పాత సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపరిస్తుందన్నారు. ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవాలని లేనియెడల తాము పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

## రాజ్యాధికారం లేక వెనకబడ్డ బీసీలు

**నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.**



రాజ్యాధికారం లేకపోవడం వల్లనే బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని బీసీ హక్కుల సాధన సమితి కోదాడ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు మండవ నాగమణి అన్నారు. ఆదివారం ఆమె నడిగూడెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటినుంచి ఓట్లు మనవే సీట్లు మనవే అని గత 75 ఏళ్లుగా బీసీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ వస్తున్నదని గత అసెంబ్లీలో 23 మంది బీసీ ఎమ్మెల్యే ఉంటే ఇప్పుడు 19 మంది మాత్రమే ఉన్నారని ఈ పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు కూడా ఈ దేశంలో బీసీలను మోసం చేశాయని, విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగాల్లో బీసీలు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని అవన్నీ కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని ఎస్సీ మరియు ఎస్టీలకు వారి జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు ఉన్నాయని మరియు 60 గా ఉన్న బీసీలను ఎందుకు గత 77 సంవత్సరాలుగా పాలకులు మోసం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు దేశవ్యాపితంగా కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు

*నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్నం భోజన పథక కార్మికులు ఈనెల 16, 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెలవారీగా బిల్లులు చెల్లించడం లేదని గౌరవ వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని, గ్యాస్ అందజేయాలని, యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. వంటావార్పుకార్యక్రమంలో భోజన పథక కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

*మునగాల డిసెంబర్ 15 ప్రభాతవార్త*



అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా వివిధ ఇండ్లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి నేటికీ సంవత్సరకాలం అవుతుందన్నారు. వాగ్దానం అమలు కాలేదని హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు.. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అనేకమంది పేదవాళ్లు నేటికీ పూరి గుడిసెలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు.వారికి తక్షణం ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేస్తానని పేదవారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పేద ప్రజల కోసం సిపిఎం పార్టీ అనునిత్యం పోరా టాలు చేస్తుందని పేదల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న వైస్ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం మిట్టగనుపుల సైదులు ములకలపల్లి సైదులు నాగరాజు పాల్గొన్నారు

## ఘనంగా హనుమద్గాయత్రి మహాయజ్ఞం



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని మాండ్ర గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవా లయంలో హనుమద్గాయత్రి హోమాన్ని ఆదివారం గురుస్వామి డా॥ ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు, మనికంఠా చార్యుల, మాలాధరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. గణపతా పూజా పుణ్యాహవాచనం నవగ్రహ ఆరాధన, మండపం పూజ, శ్రీ ఆంజనేయ స్వామికి సింధూర లేపనం, మరియు పంచామృతాభిషేకములు, సింధూర లేపనం., తదితరు కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ, శశిధర్ శర్మ, కొత్తపేట నరసింహాచార్యులు, మూసోజు నవీన్ శర్మ, విక్రమ్ శర్మ, వెంకటేశ్వర్లు, గురుస్వామి గురిజ లాలు, ప్రసాద్, లోకేష్, కిరణ్, మల్లెబోయిన సత్తయ్య, చేతరాజు సత్తయ్య గురిజ రాము బండ శ్రీకాంత్, దుర్గయ్య, రాములు, జెరిపోతుల రమేష్, మన్నెం వెంకట్ కుమ్మరి కుంట్ల సత్తయ్య,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుబంధు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలి

-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*రఘునాథపల్లి, డిసెంబరు15 (ప్రభాతవార్త):*

కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో అయినా రైతుబంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు కావటి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి ఆది సాయన్న పాల్గొని గ్రామంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన



ఇటుకల హన్మాజీ, తూడి బిక్షపతి, తూడి ఆంజనేయులు, మల్లేష్, శ్రీనివాస్ మరికొంతమంది రాజారెడ్డి సమక్షంలో సిపిఐపార్టీలో చేరగా వారికి సాదరంగా పార్టీకండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే సంవత్సరకాలం గడిచిపోయింది, కానీ రైతులకు 2లక్షల రుణం మాత్రం కొంతమందికి అందలేదని, ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులను రుణాలను బేషరతుగా మాఫీచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు కొంతమంది చేతిలో ఆక్రమణలకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి కబ్జాలబారి నుండి చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లపథకంలో పూర్తిగా ఇల్లులేని నిరుపేదలకు అందే విధంగా అధికారులు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండలనాయకులు తూడి రేణుబాబు, తూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, డిసెంబరు15 (ప్రభాతవార్త):*



తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో ఈనెల 16న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జిల్లాలోని అధికారులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్షల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నా మన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి సోమవారం దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలకు విముక్తికల్పించిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్‌పటేల్

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు15 (ప్రభాతవార్త):*



భారతదేశ మొదటి ఉపప్రధాని మొదటి హోంమంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మ కంటి అనిల్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మొదటగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆనాటి నిజాం ప్రభుత్వాన్ని మెడలువంచి నిరంకుశ పాలనుండి తెలంగాణ ప్రజల విముక్తి కల్పించిన గొప్పవ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఈరోజు తెలంగాణ ప్రజలు స్వతంత్రంగా ఉంటున్నారంటే అది సర్దార్ వల్లభాయ్ పటేల్ చలవేనని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హరిశ్చంద్ర గుప్త బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, రాష్ట్రనాయకులు కొంతం శ్రీనివాస్, ఉడుగుల రమేష్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి, బింగిరమేష్, కార్తీక్ కోట వినోద్, చందు, ఆకులక్రాంతి. పులిగిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

*జనగామ టౌన్, డిసెంబరు15 (ప్రభాతవార్త):*

కారు- బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేటకు చెందిన సందెల అశ్విన్, ఎస్. అంజి ఇద్దరుకూడా ఏపీ 36 ఎజి 1935నంబరుగల పల్సర్‌బైక్‌పై బచ్చన్నపేట నుంచి జనగామకు వస్తుండగా మార్గమధ్యంలో ఓబుల్‌కేశ్వాపూర్ స్టేజీ రైస్‌మిల్ దగ్గర జనగామ నుంచి వస్తున్న టీఎస్ 09 ఎఫ్ఎస్ 7493నంబరుగల యాష్ కలర్ కారు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న అశ్విన్ ఎడమచేయి విరిగి తీవ్రంగా గాయాలు కాగా, వెనుక కూర్చున్న అంజి కి కూడా గాయాలు అయినట్లు తెలిపారు. సంఘటనలో గాయపడిన వారినిస్థానికులు 108ద్వారా జనగామ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కాగా అతివేగం, అజాగ్రత్తగా కారునడిపి ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు మల్యాల శ్రీధర్ చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*జనగామ టౌన్, డిసెంబరు15 (ప్రభాతవార్త):*

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన జనగామ పట్టణంలో జరిగింది. సంఘటనకు సంబంధించి మృతుడి అన్న తాటికొండ నాగరాజు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులుతెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన తాటికొండ జగదీష్(40) శనివారం రాత్రి 11.30గంటల సమయంలో ఏపీ36జె 7794 నంబరుగల హోండాషైన్ బైక్‌పై హైదరాబాద్ రోడ్డులో వెళ్తుతూ సురక్ష ఆస్పత్రివద్ద యూ టర్న్ తీసుకొని జనగామ చౌరస్తా వైపు తిరుగుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బైక్‌పైనుంచి కిందపడిన జగదీష్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108ద్వారా జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆస్పత్రినుంచి వచ్చిన సమాచారం మేరకు ఆస్పత్రికి వెళ్లిచూడగా తమ్ముడు జగదీష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించిన మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స చేస్తున్న తరుణంలో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. కాగా, ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదుచేయగా పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

*జాలూరుపాడు, డిసెంబర్ 15 - (ప్రభాతవార్త):*



స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో లేళ్ళ వెంకట్ రెడ్డి కంచర్ల రామారావు పెండ్యాల నగేష్ పెండ్యాల నరసింహారావు వెంకటేశ్వర్లు గణేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, డిసెంబరు15 (ప్రభాతవార్త):*



అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో పరమపదించారన్న విషయాన్ని తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. విషయం తెలిసిన వెంటనే వచ్చి ఆర్థికసాయం అందించినందుకు గాను కోడూరు శివకుమార్ గౌడ్‌కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్దిరాములు, ఇటికాలఅభినయ్, సొప్పరి కొమురయ్య, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: పెండ్యాల

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - (ప్రభాతవార్త):*



ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరు కోటేశ్వరరావు లు అన్నారు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పెండ్యాల విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆణిముత్యం మహాత్మా గాంధీ బోధించిన సత్య ము అహింసా హరిజనోద్ధారణ అనే ఆశయాల కొరకు జీవితాంతం శ్రీరాములు కృషి చేశారన్నారు ఆంధ్ర ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగానికి అమరజీవి అనే పేరు బిరుదు లభించిందన్నారు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని సత్యాగ్రహాలు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించి గాంధీ జి చే ప్రశంసలు పొందారన్నారు భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు ప్రాంతీయ భాషల వ్యాప్తికి 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తాను బలిదానం చేసుకున్నాడని పేర్కొన్నారు గాంధీజీ చెప్పిన నిర్మాణ కార్యక్రమాలు తెలుగు నాట సక్రమంగా సాగాలంటే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని ఏకంగా పోరాడి అసువులు బాసిన అనంతరం లక్ష్యాన్ని సాధించిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు

## భక్తుడి నిలువెత్తు తులాభారం

*పాలకుర్తి, డిసెంబరు15 (ప్రభాతవార్త):*



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహా స్వామికి ఆదివారం ఓభక్తుడు నిలువెత్తు చిల్లరనాణాలను తులాభారంగా సమర్పించాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు పబ్బసోమయ్య ఫస్ట్ వేవ్ కరోనాతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా శ్రీ సోమేశ్వరస్వామికి నిలువెత్తు చిల్లరనాణెములతో తులాభారంగా సమర్పిస్తానని మొక్కుకున్నాడు. ఆరోగ్యంనయం కావడంతో నిలువెత్తు 78కేజీల సుమారు రూ.30వేల చిల్లరనాణేలను తులాభారంతో స్వామివారి హుండీలో పోశారు. కోరిన కోరిక నెరవేరడంతో స్వామివారికి మొక్కు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కాలువ పూడిక ద్వారా కొంపల్లి చెరువును నింపుతాం

..వెదురే బ్రదర్స్

**మునుగోడు,డిసెంబర్15,ప్రభాతవార్త:** కొంపల్లి పెద్ద చెరువుకు నీళ్లు నింపి రైతుల పంటపొలాలకు నీరు అందేలా అధికారులతో దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్య లను పరిష్కరించేలా కృషి చేస్తామని వెదిరె మెగారెడ్డి,వెదిరె విజేందర్ రెడ్డిలు అన్నారు.ఆదివారం కొంపపల్లి గ్రామానికి సంబందిచిన 50మంది రైతులతో కలిసి పుట్టపాక గ్రామంలో ఉన్న చెక్‌డ్యాం నుండి కొంపల్లి పెద్ద చెరువు వద్దకు పంట పొలాలను పరిశీలిస్తూ 4కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వెదిరే బ్రదర్స్ కాలువకు ఉన్న సమస్యలను పరిశీలిస్తూ అక్కడ ఉన్న రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పుట్టపాక గ్రామం నుండి కొంపల్లి పెద్ద చెరువుకు నీళ్లు నింపే కాలువ యొక్క నీటిని దారిమళ్లించడం వల్ల కొంపల్లి గ్రామ రైతులు కొన్ని సంవత్సరాలుగా పంట పొలాలకు నీళ్లు లేక పంటలు పండించుకోలేక పోతున్నారని వారి ఇబ్బందులను ,బాధలను చూసి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయనున్నట్లు



తెలిపారు.కాలువ పూడికను ,కాలువకు అనుసంధానంగా అవసరమైన చోట బ్రిడ్జిలను కట్టించేవిదంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.తమ సమస్యలు పరిష్కారమయితే సంవత్సరానికి రెండు పంటలు పండిస్తామని రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట రైతులు,తదితరులు ఉన్నారు.




## శివ మరణం మరువలేనిది


...కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు



**మునుగోడు,డిసెంబర్15,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని తుర్కగూడెంలో కుందూరు శివ అనివార్యకారణాలవల్ల శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం శివ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు.శివ మరణం మరువలేనిదని ,కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించినవారిలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,బండారు మల్లేష్,నీల శివ,దుర్గయ్య, సైదులు,తదితరులు ఉన్నారు.

## పెరిగిన చలి, పడిపోయిన ఉష్ణోగ్రతలు

..చలి తీవ్రతతో గజగజ వణుకుతున్న ప్రజలు



**చండూరు,డిసెంబర్15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజు రోజుకూ పెరుగుతూ ప్రజలను గజగజ వణికిస్తోంది.చండూరులో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉదయం 6 దాటినా ప్రజలు ఇండ్లలోంచి బయటకు రావాలంటే చలికి వణికిపోతున్నారు.చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారు. స్కూల్‌కు వెళ్లాలంటే చిన్నపిల్లలు మారం చేస్తున్నారు. చలి ప్రభావంతో వృధ్దులు ,చిన్న పిల్లలు ఆరోగ్య సమస్యలకు గురువుతున్నారు.పొలాల్లో పనులు చేసే రైతులు,ఇతర కార్మికులు ఈ చలితో బాగా ఇబ్బంది పడుతున్నారు.రాబోయే రోజుల్లో చలి తీవ్రత కాస్త తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది.బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతుల కొద్దిగా పెరుగుతాయని అంచనా. అయితే రాత్రి ఉష్ణోగ్రతలు మాత్రం మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తుండగా, చలి ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఉదయం వేళల్లో హడావుడి సన్నగిల్లింది.ప్రజలు కాఫీ,టీలు తాగడానికి ఆసక్తి చూపుతున్నారు. వెచ్చని బట్టలు, దుప్పట్ల అమ్మకాలు పెరుగుతున్నాయి. రోడ్లపై తెల్లవారుజామున తరచుగా మంచుతో వానదారులు ఇబ్బందులు పడుతున్నారు.స్వెట్టర్లు ,మంకీ క్యాప్‌లేకుండా బయటకు వెళ్లలేని పరిస్థితి.

## షేక్ గోరెపాషా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,డిసెంబర్15,ప్రభాతవార్త:** చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన షేక్ గోరెపాషా శుక్రవారం అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న దేవకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి వెంట సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నరసింహారెడ్డి, మాజి జెడ్పీటిసి జటావత్ హరినాయక్,మాజి ఎంపిపి కొండూరి భవాని పవన్‌కుమార్, తాజా మాజి సర్పంచ్ బోలగోని మల్లమ్మ జంగయ్యగౌడ్, కేశగోని వెంకటేష్‌గౌడ్, కేశగోని నరసింహ,బూడిద వెంకటయ్య,మద్దెల నరసింహ, నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర నాయకులు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గోషిక అంజన్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గాధగోని వెంకన్న గౌడ్, అయితగోని నరసింహ గౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, సోమగాని రామకృష్ణ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, కానుగు శ్రీను, ఐతగోని సైదులు గౌడ్, కొంపెల్లి సైదులు, మేకల వీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని బాకిగూడెం గ్రామానికి చెందిన మన్నెం లింగయ్య అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట బెండల్‌పహాడ్ మాజి సర్పంచ్ తొడుసు వీరయ్య తదితరులు నివాళులు అర్పించారు.



## అయ్యప్ప ఆంజనేయస్వామి మాలాధరులకు అన్నప్రసాదం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గురుస్వాములు మటట్టిపల్లి యాదగిరి , ఆమనగంటి నాగరాజు ,ఐలయ్యల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతిరోజు అయ్యప్ప ఆంజనేయ స్వామి మాలాధరులకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రానికి చెందిన పసునూరి శ్రీనివాస్ గీత ద ంపతులు ఆదివారం అన్నప్రసాదానికి తమ దాతృత్వాన్ని అందించారు.ఈ సందర్భంగా స్వాములు వారికి శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఆశీస్సులు అందించారు.

## అనాధలు, అభాగ్యులకు అన్నదానం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



ప్రతి నిత్యం నిరుపేద అనాధ అభాగ్యులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో పట్టణ కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు పాల్వాయి ప్రసాద్ ధనలక్ష్మిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా తమ దాతృత్వంతో 100 మంది నిరుపేదలు, అనాధలు, అభాగ్యులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా స్వయంగా వడ్డించారు.భోజనం చేసిన వారు ప్రసాద్ కుటుంబాన్ని చల్లగా ఉండాలని దీవించారు.ప్రతి ఒక్కరూ తమ తమ జీవితంలో ముఖ్యమైన రోజులలో పేదలకు అభాగ్యులకు అన్నదానం చేయాలని మనం సంస్థ నిర్వాహకులు ధైద నాగరాజు కోరారు.కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్‌రావు, నాగశ్రీసుదీక్ష, అలంపల్లి కిషన్, సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

**చింతపల్లి,డిసెంబర్15,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాయి సన్నిధి సాయిబాబా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల విగ్రహాలకు పంచామృభిషేకం, పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. భక్తులు ఈ వేడుకల్లో అధిక సంఘలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ్య పావని దంపతులు,ప్రధాన కార్యదర్శి కొమ్మరిశెట్టి వెంకటయ్య చంద్రకళ,కోశాధికారి వూరే కృష్ణయ్య దంపతులు,కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి,తడకమళ్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**జిల్లా సహాయకార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్**

**చిట్యాల రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** సీపీఐ 100ఏళ్ల ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30న నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందన్నారు. పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 26న అన్ని గ్రామాల్లో



కార్యకర్తలు పార్టీ జెండాలు ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా లక్ష్మయ్య, ఎర్పుల రాములు, జిల్లా యాదయ్య, బొబ్బల శంకర్ రెడ్డి, సీమ అంజయ్య, అశోక్, శివ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లిలో గోమాతకు అంత్యక్రియలు

*కేతేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



కేతేపల్లి శ్రీపార్వతీ శంభు లింగేశ్వర స్వామి దేవుని ఆవుకు రోడ్డుమీద బస్సు తగిలి రెండు రోజులుగా గాయాలతో రోడ్డు మీద ఉన్న ఆవు ఈ తెల్లవారుజామున మరణించినది. ఊరి దేవుని ఆవు అంతిమ సంస్కారాలను గ్రామ శివాలయం కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ శంభులింగేశ్వర దేవాలయ నుండి ఆవును ఘనంగా మేళ తాళాలతో టపాకులతో అంతిమ యాత్ర కొనాసగుతున్నప్పుడు గ్రామ భక్తులు మహిళలు వారి వారి ఇంటి ముందుకు



వచ్చినప్పుడు నీళ్ళు ఆరపోసి కొబ్బరికాయలతో హారతిలో పసుపు కుంకుమ పూలుతో ఘనంగా సాగనంపడం జరిగింది. గుడి ఆవు ఎంతో పుణ్య జీవి ఈ అంతిమ యాత్ర గ్రామానికి మరుపురాని యాత్రలో పాల్గొన్న దేవాలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, పిల్లలు, వాయిద్య కారులు మహిళలందరూ కలిసి ఘనంగా సాగనంపడం జరిగింది.

# చిన్ననాటి మిత్రుని పరామర్శించిన మండలి ఛైర్మన్

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీ లోకి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు తన చిన్ననాటి మిత్రుడు శీల రాజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది చిట్యాలలోని తన నివాసంలో బెడ్ రెస్ట్ తీసుకొంటున్న రాజయ్యను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. చిట్యాలలో రాజయ్య నివాసానికి వెళ్లి ఆయన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు , కనకదుర్గ ఛైర్మన్ మారగొని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వామి వారి మాస కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

చెర్వుగట్టులో భక్తుల కొంగుబంగారంగా కొలువై ఉన్న శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి తిథిని పురస్కరించుకుని ఆలయ మహామండపంలో స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు అధికారుల ఆధ్వర్యంలో భక్తుల హరనామస్మరణ తో ఘనంగా నిర్వహించారు.ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ , అర్చకులు కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కార్యక్రమాన్ని ఆద్యంతం భక్తిప్రపత్తులతో నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మండలి ఛైర్మన్ గుత్తా పరామర్శ

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభతవార్త*



తన ప్రైవేటు సెక్రెటరీ ఏనుగు నర్సింహారెడ్డి తల్లి లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమానికి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ ఛైర్మన్ మార్గోని ఆంజనేయులు గౌడ్ తదితరులున్నారు.

# ఘనంగా గాయత్రి హోమం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జగద్గురు శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో నల్లగొండ ఆర్యసమాజ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం గాయత్రి హోమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజ్ ప్రతినిధి చింత హరి ప్రసాద్ మాట్లాడుతూ స్వామి దయానంద సరస్వతి నిర్దేశించిన అగ్నిహోత్రాన్ని జిల్లాలో అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో నిర్వహించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అందులో బాగంగానే వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ గాయత్రి మాత హోమాన్ని నిర్వహించామని తెలిపారు.కార్యక్రమంలో కొత్తపల్లి రాములు, ములుగురి యాదగిరి, నటరాజ్, పోలోజ్ శ్రీను, ప్రొ॥శ్రీకాంత్, పాలకూరి నటరాజ్, ఉదయ్, హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆలయ వ్యవస్థా పకులు పెందోట సోము, దేవస్థాన ఛైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, కార్యదర్శి చొల్లేటి శ్రీనివాస్, సత్యనారాయణ, భిక్షమయ్యగడ్డం సత్తయ్య, అర్చకులు ఉత్తరపల్లి ఆనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.కుమారి సౌమ్య యోగ దర్శనం స్తోత్రాన్ని మంత్రపుష్పాన్ని శ్రవణానందంగా పఠించారు.




# వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామ పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వెలిమినేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెలిమినేడును మండలంగా ప్రకటించేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. దీంతో పాటుగా గ్రామంలో కాలుష్యాన్ని వెదజల్లే ఫార్మా పరిశ్రమలను నియంత్రించాలని, ఇండస్ట్రియల్ పార్కుకు సంబందించిన భూ సమస్యలను పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నర్సింహా, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ప్రధానకార్యదర్శి కూనూరు గణేశ్, కోశాధికారి గోలి సాయి, పోలగోని శ్రీకాంత్, అరూరి పవన్ తదితరులు ఉన్నారు.

# నేడు రేణుక ఎల్లమ్మ దేవాలయం శంకుస్థాపన

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీలోని పాత శివనేనిగూడెం రోడ్డు లోగల రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేయనున్నారని పదో వార్డ్ కౌన్సిలర్ సిలివేరు మోనిక శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ ఛైర్మన్ కూరెల్ల లింగస్వామి తదితరులు హాజరవుతున్నారని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనలని పిలుపునిచ్చారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని వేద పరీక్ష లో మొదటి ర్యాంకు సాధించిన లక్ష్మీ వైష్ణవి శర్మ

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 15*



నకిరేకల్ పట్టణానికి చెందిన సుద్దాల వంశీకృష్ణ ఉమారాణి దంపతుల కుమారుడు లక్ష్మీ వైష్ణవి శర్మ తిరుమల తిరుపతిలో నిర్వహించిన వేద పరీక్షలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేద విద్యార్థులు పాల్గొని పరీక్షను ఇచ్చారు ఆ వేద పరీక్షలో మొదటి స్థానంలో అతి చిన్న వయసులో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కంచి స్వామి వారి చేతుల మీదుగా మూలం పట్టా ప్రధానం

## చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రాజాపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త




చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 115వ, ఉచిత వైద్య, న్యాయ సలహా శిబిరం రాజాపేట మండలం రుద్రవరం గ్రామంలో ఆదివారం జరిగింది. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కుర్రారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జాతీయ వైద్యరత్న అవార్డు గ్రహీత శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ సిహెచ్ రాజ్ కుమార్, జనరల్ ఫిజీషియన్, డయాబెటిస్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సిహెచ్ శ్లేష్ బి డి ఎస్ వైద్యులు ఆధ్వర్యంలో రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ అవకాశం కుర్రారం గ్రామ ప్రజలు వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచి పాండవుల లక్ష్మణ్, బి. చంద్రయ్య, బుర్గు రమేష్, కే. అంజిరెడ్డి, బి. శ్రీనివాస్ బి. రవీందర్ రెడ్డి, బి. భాస్కర్, ఐలయ్య, మల్లయ్య తదితరులున్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 32 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన రైతు సేవ దుకాణ సముదాయ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందేనని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54000కోట్ల లబ్ది చేశామన్నారు వ్యవసాయ రుణమాఫీ కి 22000 కోట్లు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు కొన్న నాలుగు రోజుల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. సన్న వడ్లకు బోనస్ 500 చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. రాబోవు కాలంలో అందరూ రైతులు సన్న వడ్లను పండించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. సన్న వడ్లు పండినచో రాష్ట్రంలో రాబోవు కాలంలో రేషన్ బియ్యం, అంగన్వాడీ కేంద్రాల్లో, హాస్టల్లో, స్కూళ్లలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడే రాజకీయంగా ఉండాలని ఆ తర్వాత అందరూ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. మండలంలో ఆరు, ఏడు చెరువులకు కాలువలు లేకుంటే మోటార్ల సహాయంతో చెరువులను నింపుతున్నట్లు తెలిపారు .రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు .రాష్ట్రంలో ఆలేరు అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీలు అందజేస్తామని అన్నారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు లోన్లు కూడా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మోటకొండూర్ మండలంలో పిఏసిఎస్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పిఏసిఎస్ గోదాము ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు .రైతులకు గిట్టుబాటు ధర, వడ్ల కొనుగోలులో రాష్ట్రంలో ఆలేరు ముందంజలో ఉందని అన్నారు. అందరం కలిసి మెలిసి ఉండి ఆలేరు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మలరామారం చైర్మన్ గుదె బాల నరసింహ, ఆలేరు చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్, యాదగిరిగుట్ట చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసాపాయ యాదగిరి ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాద భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ల్యూసీ లక్ష్మీబాయి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మాజీ సర్పంచులు సోమిల్ల వెంకటేష్, పోగుల ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, ఎలగల రాజయ్య, పడాల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు, పాల్గొన్నారు



## గురుకుల విద్యార్థి అస్వస్థత పై ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాజపేటలోని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధికార కాంగ్రెస్ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ, విద్యార్థుల గురుకుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలను అడ్డుకొని గేటుకు తాళం వేయడం ఎంతవరకు న్యాయమని, కామన్ డైట్ ప్రారంభం సమయంలో విద్యార్థి అస్వస్థతకు బాధ్యత వహించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ కామన్ డైట్ ప్రారంభించిన సందర్భంగా శనివారం రోజున రాజపేట సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమీకృత భోజనాల పేరిట చేసిన కార్యక్రమంలో అతిథులు వస్తున్న సందర్భంగా అతిథుల పైన పెట్టిన దృష్టి విద్యార్థుల పైన పెట్టకపోవడంతో, హంగు ఆర్భాటాలకు పోయి పిల్లలకు సరైన సమయంలో భోజనం ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ పెద్దల మన్ననలను పొందడానికి పిల్లల కడుపు మార్చారన్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థి సరైన సమయానికి భోజనం లేక స్పృహ తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఇది చాలా దుర్మార్గమని దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాలన్నారు . టిఆర్ఎస్ పార్టీ గురుకులాల బాట మొదలుపెట్టడంతో అప్రమత్తమై ఎక్కడ లోపాలు బయట పడతాయనని సందర్శనలకు వచ్చిన



టిఆర్ఎస్ నాయకులను గేట్లకు తాళాలు వేసి బయట నుండి పంపించిన రాజపేట ప్రిన్సిపాల్ అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను బోధించడంలో దృష్టి పెట్టాలి కానీ.... సమస్యలను తీర్చడానికి వచ్చిన నాయకులను లోనికి రానివ్వకుండా అడ్డుపడడం సరైనది కాదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గురుకులాలకు మహర్దశ చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, బూరుగు నర్సిరెడ్డి, అంకతి సుదర్శన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, సురేష్, గజ్జల రాజు, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు

## సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

తుర్కపల్లి ,డిసెంబర్ 15 ప్రభాతవార్త

సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాన్ని నిధులతో పాటు తమ సొంత నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. సొంత నిధులను వెచ్చించి అప్పుల పాలైనట్లు తెలిపారు. పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అమల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# యాదగిరి గుట్ట వార్త

## బొందుగులలో బిజెపి పార్టీ సమావేశం

రాజాపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త.



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి పార్టీ సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశంలో బొందుగుల గ్రామంలోని 90, 91, 92, బూతులకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 90వ, బూత్ అధ్యక్షులుగా చాపురం శ్రీశైలం, 91వ, బూత్ అధ్యక్షులుగా పొన్న మైన నాగరాజు, 92వ, భూత్ అధ్యక్షులుగా కోనేటి శ్రీరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోందు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజం నగేష్, పుట్ట వీరయ్య, ముత్యం రాజు, బాల్ల శ్రీకాంత్, కోనేటి శ్రవణ్, అమరాజ్ శ్రీనివాస్, అమరాజు నరసింహులు, రాజమైన కుమార్, వట్టెం శ్రీకాంత్, కాలూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజల్లో మాజీ ఆలేరు శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప మాల ధారణ ద్వారా స్వాములు దేహ, మనసు శుద్ధి జరుగుతుందని ప్రజల్లో ప్రత్యేకమైన భక్తిశ్రద్ధలు పెంపొందించబడతాయన్నారు .మాల ధారణ చేసిన స్వాములందరు అయ్యప్ప దర్శనానికి క్షేమంగా వెళ్లి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ సామల రమేష్ స్వామి నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి కటకం స్వామి మండల యువజన నాయకులు పిట్టల వెంకటేష్ తండా వెంకటేష్ కటకం పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ఆలేరు డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఆలేరు మునిసిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన ఆలేరు కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు, టిపిసిసి రాష్ట్ర ఓబిసి మెంబర్ ఎగిడి శ్రీశైలం కుమారుడు ఎగిడి విద్యాసాగర్ వివాహానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తదితరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎగ్గిడి రవి, బాలరాజు, సంపత్, కంతుల శంకర్, పేరపు రాములు కమ్మంపల్లి శ్రీరాములు, జెట్టా సిద్దులు,ఎగ్గిడి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు,పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో అయ్యప్ప మహా పడిపూజ

బీబీనగర్ డిసెంబర్ 15, (ప్రభాతవార్త):

మండలంలోని మహాదేవపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఆ గ్రామ సన్నిధాన స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించుకుని శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం కోసం బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ నాయకులు తుపల్లి కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, ఆకుల ప్రభాకర్, ఆకుల శ్రీనివాసరావు, దొడ్డి జంగయ్య,గురు స్వాములు దండెం ప్రభాకర్, రావుల నవీన్ కుమార్, రావుల శేఖర్, మంచాల కుమార్, కృష్ణ, దేవరకొండ వేణుగోపాల్ పచ్చిమట్ల వంశీ తదితరులు ఉన్నారు.



## పొట్టి శ్రీరాములుకు గణ నివాళి.

ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 15 ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమర యోధులు పొట్టి శ్రీరాములుకు మండల ఆర్య వైశ్య సంఘం సభ్యులు నివాళులర్పించారు. మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన అమరణ నిరాహార దీక్ష చేసి, ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం, యువజన మండల కార్యదర్శి రావుల వెంకన్న , సంఘం మాజీ అధ్యక్షులు దారం ఆంజనేయులు,సంఘం నాయకులు మర్యాల వెంకటేశ్వర్లు, గందె సత్యనారాయణ, మురారిశెట్టి శంకరయ్య,మురారి శెట్టి శంకర్, మురారిశెట్టి శ్రీశైలం, మురారి శెట్టి సురేష్, మురారి శెట్టి లక్ష్మణ్, మురారిశెట్టి సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 15 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం సమన్వయకర్త రేగీ బాల నర్సయ్య అన్నారు.మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో అలంకరణ చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గతంలో గ్రామాల్లో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్ టి రామారావు మీద ఉన్నటువంటి అభిమానం తో ప్రజలు టిడిపి సభ్యత్వాలు తీసుకుంటున్నారని, పార్టీ సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, గుండాల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్న బాబురావు, ఎడవల్లి సత్తయ్య పాల్గొన్నారు.



## స్వర్ణగిరి క్షేత్రంలో భక్తుల సందడి

భువనగిరి రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో ఆదివారం సందడి నెలకొంది. ఇష్టదైవమైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడి వేచి ఉన్నారు.ప్రత్యేక దర్శనానికి సైతం భక్తులు బారులు తీరారు. ఉదయం నుండే భక్తుల తాకిడి నెలకొనడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి ఆది మాధ్యంతరహితుడైన స్వర్ణ గిరి స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులైన స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వడంతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో భాగంగా 4 వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.



## డైట్ కాస్మోటిక్ చార్జీలు పోరాట ఫలితంగానే పెంపు: జక్కి నగేష్

బీబీనగర్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం పోరాటాల ఫలితంగానే డైట్ మెస్ చార్జీలను పెంపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గురుకుల సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు అధ్యయనం చేయడం జరిగిందని అని తెలిపారు. కెసిఆర్ హయంలో తెలంగాణ గురుకులాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుచూపుతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పేద విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేసేందుకు గురుకులాల సంక్షేమ వసతి గృహాల బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ప్రభుత్వం విద్యాసంస్థల్లో సంక్షేమ హాస్టల్లో గురుకులల్లో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని అన్నారు. విద్యాసంస్థలు అద్దె భవనాల్లో కాకుండా శాశ్వతంగా ప్రభుత్వ భవనాలు నిర్మించాలని మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, విద్యారంగానికి సరిపోయే నిధులు కేటాయించాలని కోరారు. విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని అప్పుడే విద్యార్థులకు సామాజిక బాధ్యత పెరుగుతుందని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.






## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు


బీబీనగర్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వర్ష ఎంక్లేవ్ లోని ప్రజలు విద్యుత్ సంస్థతో ఇబ్బందులు గురవుతుండగా విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే స్పందించి ఒక కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, కిరణ్, భానుక ఆంజనేయులు, పాలకూర గోపాల్, భీష్మాచారి, ఖలీల్, లైన్మెన్ బాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బీబీనగర్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:



కారును లారీ ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండమడుగు మెట్టు జైన్ పరిశ్రమ వద్ద ఆదివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఇన్నోవా క్రిస్టా వాహనంలో జనగామ నుండి హైదరాబాద్ వైపు వెళ్తుండగా వెనక వైపు నుండి వచ్చిన లారీ డ్రైవర్ జాగ్రత్త, నిర్లక్ష్యంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వినాయక్ నగర్ మేడిపల్లి కి చెందిన కార్ డ్రైవర్ షేక్ అవైస్(24) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తండ్రి ఎస్కే వాజిద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఎయిమ్స్ పాలక మండలి సభ్యులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నియామకం.

భువనగిరి ,డిసెంబర్ 15 ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా 12 ఎయిమ్స్ కి పాలక మండలి సభ్యులుగా 24 మంది లోక్ సభ ఎంపీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఇందులో తెలంగాణలోని బీబీనగర్ ఎయిమ్స్ కి పాలక మండలి సభ్యులుగా మహబూబ్ నగర్ ఎంపీ( బిజెపి )పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారు,భువనగిరి ఎంపీ కాంగ్రెస్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి లు ఎంపికయ్యారు. ఈ మేరకు లోక్ సభ సచివాలయం శనివారం రాత్రి అధికారికంగా ఒక బులిటెన్ విడుదల చేసింది.





# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### -కొనసాగుతున్న అయ్యప్పస్వాముల మహా అన్నదాన ప్రసాద వితరణ

### -మిర్యాగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*





ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్‌లో అయ్యప్పస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో దాతలు గుడిపాటి నవీన్, బండారు కుశలయ్య, నేతాజీ కూరగాయల మార్కెట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న అయ్యప్పస్వాముల మహాఅన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 16న అయ్యప్పస్వామి దేవాలయం నుండి ఉదయం 6గంటలకు స్వామి వారి కలషం ఊరేగింపుగా గుడిపాటి నవీన్ ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, అయ్యప్పస్వాములు, భక్తులు,కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి,పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, బల్గూరి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షకు అలస్యంగా వచ్చారు ఏడుగురు వెనుతిరిగి వెళ్లారు

### -పకడ్బందీగా ప్రారంభమైన గ్రూప్-2 పరీక్షలు

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా అదివారం గ్రూప్-2 పరీక్షలు పకడ్బంది ఏర్పాట్ల నడుమ ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణం,మండలంలోని 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష పేపర్-1 ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించారు. అభ్యర్థులను మెటల్ డిక్టర్‌తో తనిఖీలు చేసిన తదుపరి కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులుఉదయం 9:30గంటలకే పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలనే నిబంధన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెట్టారు. ఉదయం 9:30గంటలకు ఒక్క నిమిషందాటిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపడం జరగదని నిబంధన ఉన్న విషయాన్ని పబ్లిక్ సర్వీస్ కమిన్ విస్తృత ప్రచారం



నిర్వహించి సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేసింది. అయినప్పటికీ మిర్యాలగూడ పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాల పరీక్ష కేంద్రానికిఅలస్యంగా సుమారు ఏడుగురు అభ్యర్థులు రాగా వారిని అధికారులు, రూట్ అఫీసర్ మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పి.లోకేష్అనుమతించలేదు. దీంతో అభ్యర్థులు పరీక్ష కేంద్రం నుండి వెనుతిరిగి వెళ్లారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణ, మండలంలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా పరీక్ష పేపర్-1 ఉదయం 10గంటల నుండిమధ్యాహ్నం 12:30గంటల వరకు నిర్వహించగా మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు పేపర్-2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలవద్ద 144సెక్షన్ అమలు ఉంది. 28 కేంద్రాల్లో మొత్తం 7,941మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగాపేపర్-1 పరీక్షు 3086 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 4855 మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారు. పేపర్-2పరీక్షకు 3062 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా 4879మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాలేదు. పరీక్ష కేంద్రాలనుమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ తనిఖీ చేశారు.



అయన వెంట తహశీల్దార్ హరిబాబు, రీజిల్ కో-అర్డినేటర్ వెంకటరమణ,రూట్ అఫీసర్లు బాలునాయక్, దర్మానాయక్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, శివకుమార్, జాయింట్ రూట్అఫీసర్లు, సిఐ నాగార్జున,ఎస్ఐలు సుధీర్‌కుమార్, నరేష్, శేఖర్, రూరల్ ఎస్ఐ పి.లోకేష్, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, అసిస్టెంట్ కో-అర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటాలను అణిచివేస్తున్న (బి జె పి) ప్రభుత్వం

*మాడుగులపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రైతాంగ పోరాటాలను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు.ఆదివారం నాడు మాడ్గులపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు చట్టాలను తీసుకొచ్చినప్పుడు గల్లీ నుండి ఢిల్లీ వరకు రైతులు అనేక నిర్బంధాలు,అటుపోట్లు,దాడులు జరిగినా కూడా నిద్రాహారాలు మాని వీరోచిత పోరాటం చేసి రైతు నల్ల చట్టాలను ఉపసంహరించుకునే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాడారని గుర్తు చేశారు.తద్వార వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకుందన్నారు.కానీ అది ప్రకటనల వరకే పరిమితం చేసి మళ్ళీ రైతులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కోసం ప్రభుత్వాలపై ఆధారపడడం సిగ్గుచేటు అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి మద్దతు ధరల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి పని దినాలను పెంచి, దినసరి వేతనాలను పెంచాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.తక్షణమే రైతు భరోసా మరియు 2 లక్షల రుణమాఫీ ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు.ఇండ్లు లేని పేదలకు గుర్తించి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.సొంత స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు,పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్,పతాని శ్రీను,జూకూరి నాగయ్య,అయితగాని విష్ణు,గడగోజు వెంకటాచారి,ఊరుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

# ప్రమాదకరంగా మూల మలుపుల వద్ద గుంతలు, చెట్లు

*:మాడుగులపల్లి,డిసెంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని, ఆగమోత్కూర్ నుండి బొమ్మకల్, కల్వలపాలెం లకు వెళ్లే దారిలో కొన్ని మూల మలుపుల వద్ద, ప్రమాద కరంగా గుంతలు,పిచ్చి చెట్లు రోడ్డుకు పెరగడం తో వాహనదారులకు ప్రమాదకరంగా ఉందని, మరి ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణం చేసేవారికి,మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని, మాడుగులపల్లి నుండి పాములపాడు వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నప్పటికి, ఆగమోత్కూర్ నుండి బొమ్మకల్, కల్వలపాలెం, పాములపాడు వరకు ఉన్న,బి టీ రోడ్డును కూడ విస్తరించాలని, నిత్యం ఈ నాలుగు, ఐదు గ్రామాలనుండి మండల కేంద్రానికి వివిధ అవసరాల నిమిత్తం రోజు ప్రయాణిస్తున్న కారణంగా, ఈ రోడ్డును కూడా విస్తరించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని, ఆర్ అండ్ బి (ఏ ఈ ) కోరినట్లు బి ఆర్ ఎస్ నాయకులు చింత కాయల నరసయ్య, గ్రామస్తులు తెలిపారు.

# జోరుగా బెల్టు దందా..

*మాడుగులపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండలంలో, 28 గ్రామ పంచాయితీలుండగా ప్రతి గ్రామ పంచాయతీ లో, దాదాపు 5నుంచి 10 బెల్టు షాపులున్నాయని, గ్రామాలలో కనీసం మైనారిటీ కూడా తీరని యువత, బ్రిజర్లు, బీర్లు అని, టైమిమింగ్స్ తో పని లేకుండా అన్ని వేళల అన్ని రకాల మందు, వైన్స్ లలో దొరకనివి కూడా కిరాణం నడిపే ప్రతి షాపు,బెల్ట్ షాపుల అవతార మెత్తి మూడు పువ్వులు, ఆరు కాయల్ల గా, దందా సాగిస్తుండడంతో గ్రామాలలోని యువత మద్యానికి బానిస అవుతున్నారని, కావున బెల్ట్ శాపుల దందాను ప్రభుత్వం నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భారతీయ జనత పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహా రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను కోరినట్లు తెలిపారు.

# బహుజన విప్లవ వీరుడు పాపన్న గౌడ్

*నాగారం డిసెంబర్ 15 ప్రభాతవార్త.*



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రముఖ సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ పరిటాల రవికుమార్ గౌడ్ లు అన్నారు .తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో విగ్రహ భూమి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న యుద్ధ వీరుడు విప్లవ యోధుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపూరి శ్రీకాంత్ గౌడ్ పొదిలి రమేష్ గిలకత్తుల రాము ప్రజా గాయకులు రమేష్ పొదిల రమేష్ జలగం అబ్బయ్య లోడే రమేష్ వడ్లకొండ వెంకన్న వడ్లకొండ రాములు చిత్తలూరి రమేష్ జక్కి లింగయ్య పులుసు సోమయ్య, మద్దెల భద్రయ్య ఆకుల ప్రతాప్ మల్యాల అశోక్ మొగలగానీ అనిల్ బండ గొర్ల కుమారస్వామి, సుధాకర్, అంజయ్య శీను ,కాశీం సాయి వెంకన్న, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలి

**-చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్**

**-మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందచేసిన చెరకు రైతు సంఘం నాయకులు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలని తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేసారు. యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి రైతులకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత షుగర్ రికవరి విధానం ఆధారంగానే నిర్ణయించాలని ఆయన చెప్పారు. చెరకు రైతుల సమస్యల పరిష్కారం విషయమై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలంగాణ



చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కల్సి వినతిపత్రం అందచేసినట్లు ఆసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చా నర్సింహరావు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో చెరకు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో చెరకు పంట సాగు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు. చెరకు పంట సాగును మరింతగా పెంచేందుకు ప్రభుత్వం చెరకు రైతులను తగిన విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. రాష్ట్రంలో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తుల వలన రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల ఆదాయం పొందుతుందని ఇందులో 20శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం క్రింద బోనస్‌గా చెల్లించాలని ఆయన చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై స్పందించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటశాఖ పరిధిలో ఉందని చెప్పారు. అయినా, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాతా భాస్కర్‌రావు, రచ్చా నర్సింహరావు, యలమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేమెంట్స్ కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

**నిధులు విడుదల చేయని ప్రభుత్వం**

**24 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తైన పనులు**

**పెండింగ్లో సుమారు కోటి రూపాయల**

**మన ఊరి మనబడి పనుల బిల్లులు**

**పాఠశాలలకు తాళాలు వేస్తామంటున్న బాధితులు?**

*కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని గతంలో జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే





పాఠశాలలకు తాళాలు వేసి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగాప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీలు, నిర్మాణం తాగునీటి సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలసి ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతి హచ్చు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులు జరిగాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తయిన పనులకు బకాయిలు చెల్లించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలో ప్రారంభించే లోపు పూర్తి జాగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేనిర్మాణాల్లో అపశృతి! విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

*సత్తుపల్లి ప్రభాతవార్త*

ఖమ్మం టు దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 163 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న నియోజకవర్గం పరిధిలోని ఏంసూరు మండలంలోఈ హైవే రోడ్డు పనుల్లో అపశృతి జరిగే ఆదివారం కార్మికుడు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. ఏంసూరు ఎస్సై మేడ వీర ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రగుంటపాడు సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే వారు బ్రిడ్జి నిర్మాణాలు నిర్వ ఇస్తున్నారు. ఈ బ్రిడ్జి పైనుంచి 11 కెవి విద్యుత్తు లైను బ్రిడ్జి నిర్మాణ పనులు వద్ద పనులు చేస్తున్న ఓ కార్మికుడు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి బ్రిడ్జి పైనుంచి కార్మికుడు కిందపడటంతో తోటి కార్మికులు వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా వంగర మండలం మగ్గురు గ్రామానికి చెందిన రెడ్డి భాస్కరరావు( 37) గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారు వద్ద పనులు చేయడానికి వచ్చి ఉన్నాడు. ఎప్పటిలాగే మండలంలోని ఎర్రగుంటపాడు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనులు చేస్తుండగా శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై



చనిపోయాడని మృతునికి భార్య ఇద్దరు పిల్లలు సంతానం మృతుని మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ చెప్పారు. పెద్ద ఎత్తున జరుగుతున్నటువంటి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాలు పనుల ప్రాంతంలో గుత్తేదారు కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాల్సి ఉండగా అలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే బ్రిడ్జి నిర్మాణాల వైపు ఉన్న 11 కెవి విద్యుత్తు లైను వైర్లు తగిలి ప్రమాదం సంభవించి ఆ నిరుపేద కుటుంబ యజమాని అకాల మృత్యువాత గురవటంతో ఆ కుటుంబీకులు భవిష్యత్తు రోడ్డును పడిందని భార్య పిల్లలు అరణ్య రోదన కు గురయ్యారు. గుత్తేదారు ఇప్పటికైనా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదభరితమైన సంఘటనలు జరక్కుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కార్మికులు కోరుతున్నారు.

# బిజేపి బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*



బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లాగా పని చేయాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మండల బిజేపి బూత్ కమిటి ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి నరేందర్‌రావు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలం లోని వివిధ గ్రామాల బూత్ కమిటిల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను ఆయన అందచేసారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి నరేందర్‌రావు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో బిజేపి పార్టీని విస్తరింప చేయాలని ఆయన చెప్పారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందే విధంగా బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు బాజా రామకృష్ణ, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, ఎలిగేటి నర్సింహరావు, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, కూరపాటి రామాచారి, పులిమి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*




దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందని బిటిడిజేపిసి చైర్మన్ పివి చలమయ్య వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు ఎస్ఆర్‌డిఇఎస్ ఎనేబల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి శిక్షణ పై అవగాహన, మార్గదర్శక సూచనల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్‌డిఇఎస్ ఎనేబల్ ఇండియా సంస్థ ప్రతినిధి గద్దం రాంబాబు, నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దివ్యాంగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో దాదాపు వంద మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కొంగర నారాయణరావు, ఎస్ఆర్‌డిఇఎస్ ప్రతినిధి ధరావత్ జానకి, సాయికిరణ్, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# మినీ మేడారంపై చిన్నచూపెందుకో..?

నిధులు మంజూరైనా నిర్లక్ష్యం చూపుతున్న అధికారులు
ఇసుక వేస్తే రాలని విధంగా ఆదివారం హాజరైన భక్తులు
గద్దెలపై పెరుగుతున్న దొంగల బెడద
మేడారంలో కంట్రోల్ రూమ్,పీసీ ఉన్నప్పటికీ ఫలితమేది
దొంగల భయంతో దేవతల దర్శనం కష్టమే





**తాడ్వాయి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** లక్షలాది మంది భక్తులు సందర్శించే మేడారంపై అధికారులకు చిన్నచూపెందుకని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులు వచ్చారు. గద్దెలపై భక్తుల తాకిడి పెరిగింది. ముందున్నటువంటి ఆర్చీ గేటు నుండి గద్దెల వరకు భక్తులు కిటకిటలాడారు. ఎండోమెంట్ అధికారులు లేక పోవడం ఎంత నిర్లక్ష్యమో ఇట్టే తెలుస్తుంది. ఐటిడిఎ క్యాంపు కార్యాలయం నుండి గద్దెల వరకు భక్తులు కిక్కిరిసి పోయారు. దీంతో ఇబ్బంది కరంగా మారింది. ఎండోమెంట్ అధికారులు ఉన్నట్లయితే భక్తులను క్యూలైన్‌లో పంపేవారు. కంట్రోల్ చేసే వారు ఎవరూ లేక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయ నిర్వహణ ఏ రోజు బాగోలేదని భక్తులు వాపోతున్నారు. నిధులు మంజూరైనా అధికారులకు నిర్లక్ష్యం ఎందుకని భక్తులు ప్రశ్నిస్తున్నారు. రెండు నెలల ముందుగానే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఐనప్పటికీ ఎనిమిది శాఖల అధికారులు నిర్లక్ష్యంగానే ఉన్నారు. మంత్రి సీతక్క ఆదేశించినా ఈ చెవితో విని ఆ చెవితో వదిలేయడం చేస్తున్నారు. ఇంకా వారం రోజులపాటు మినీ జాతర ఉండనగా, పనులపై దృష్టి పెట్టే విధంగా ఉన్నారు. భక్తుల రద్దీ పెరగడంతో దొంగల బెడద కూడా పెరిగిందని భక్తులు వాపోతున్నారు. గద్దెల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకునే సమయంలో పిక్‌పాకెట్ చేయడం, మెడలోని గొలుసులు లాక్కెలడం వంటివి జరుగుతున్నాయని, భక్తులు కేకలు వేయడంతో జనంలో కలిసి గుర్తు పట్టకుండా పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు భద్రత చర్యలు చేపట్టకపోవడమే కారణమని అంటున్నారు. సమీపంలో కంట్రోల్ రూమ్ ఉంది. పోలీస్ స్టేషన్ ఉండగా, పోలీసు బలగాలు మేడారంలో తూతూ మంత్రంగా ఉండటం, భద్రత లేకపోవడమే దొంగలచోరబాటు పెరిగిందని అంటున్నారు. ఇదే అదునుగా భావించిన దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మినీ మేడారం దగ్గర పడటంతో భక్తులు వేల సంఖ్యలో చేరుకుంటున్నారు. ఎక్కువ మంది పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే వారే ఉన్నారు.

# అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్.





**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 15(ప్రభాతవార్త).** మండలంలోని అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300 దుప్పట్లు, 220స్వెటర్స్, 100 మఫ్లర్స్, పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మ తోగూడెం, మొద్యాల తోగూడెం, చింతలపాడు, గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కొరికే చలి నుండి అటవీ గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని, గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్, శ్రీకాంత్, ప్రసన్న, అఖిల తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ప్రాజెక్ట్ నగర్ విద్యార్థిని ఎంపిక

రాష్ట్రస్థాయి ఎంపికని అభినందించిన ప్రధానోపాధ్యాయుడు





**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ ఆశ్రమ పాఠశాల ఎం లహరి అనే విద్యార్థిని జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అతి ఉత్తమ ప్రతిభ కనబరచడం వలన,రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక ఇవ్వడంతో, మా పాఠశాలకు మా ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం ఉందని, ప్రధాన ఉపాధ్యాయులు ఏం చేరాలు అన్నారు. ములుగు జిల్లా, జాకారంలో నిర్వహించిన జిల్లా స్థాయి 52వ సైన్స్ ఫెయిర్ లో విపత్తుల నిర్వహణలో భాగంగా ప్రాజెక్ట్ నగర్ ఆశ్రమ పాఠశాల నుండి, లహరి సెవెంత్ క్లాస్, విద్యార్థిని రాష్ట్రస్థాయి లో ఎంపిక జరిగింది.లహరికి అతి ఉత్తమన ప్రతిభ కనబరచన ఎంతో ప్రతిభ కనబరచడానికి ప్రోత్స హించిన సైన్స్ ఉపాధ్యాయురాలు యాకమ్మను స్కూల్ ఉపాధ్యాయులు అభినందించినారు. విపత్తుల నిర్వహణ అంశంలో జిల్లా స్థాయి ప్రదర్శనలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎం లహరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చరాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీల నియామకంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులుగా 191 - పొలసాని సంపత్ రావు, 192 - గాండ్ల శ్రీనివాస్, 193 - వీర్ల సాంబమూర్తి, 195 - కేశిరెడ్డి రాజిరెడ్డి లను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, తదితర నాయకుల సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్2 పరీక్షలు ప్రారంభం

..పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*
రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2బి పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని కోరుట్లలో అరుణోదయ కాలేజ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాటు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ , జేఎన్టీయూ కళాశాలను ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,907 మంది అభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# ఘనంగా బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*
జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1983 - 84 బ్యాచ్ బాల్యమిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ, ఇల్లందకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, సామాజిక కార్యక్రమాలను మున్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు, కో కన్వీనర్ గా మంద వెంకటరెడ్డి, కోశాధికారిగా గుండా సురేందర్, ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య, పట్టపల్లి ప్రకాష్, వాసుదేవరెడ్డి, గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# శ్రీవెంకటేశ్వరుని ఆలయంలో ధనుర్మాస ఉత్సవములకు భారీ ఏర్పాట్లు



మేళ్లచెరువు డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 16వ తేది సోమవారం నుంచి జనవరి 15వ తేది వరకు 30 రోజులపాటు నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు సారధ్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లను సిద్ధం చేశారు. ప్రతిరోజు తెల్లవారుజామున 3గం.ల నుంచి 6 గం.లవరకు, సాయ ం త్రం 6 నుంచి 9గం.ల వరకు జరుగు దైవనామ స్మరణ భజన కార్యక్రమాల్లో ప్రతినిత్య ం సుమారు 1,000 మంది భక్తులు పాల్గొని నోటి నిండా దైవనామ ం పలుకుతారు, ఇదీ ఇక్కడ ప్రత్యేకత. ప్రతిరోజు గోదాదేవి అమ్మవారి 30 పాశురములను రోజుకు ఒక్కటి చొప్పున పాశురపఠనము, పాశుర పారాయణము భక్తి శ్రద్ధలతో శాస్రోక్తంగా నిర్వహిస్తారు. ప్రతినిత్యం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, గుడి సేవలు గొప్పగా నిర్వహిస్తారు. 30 రోజులపాటు నిరంతరంగా రాత్రింబగళ్లు వెలుగు అఖండ దీపారాధనలో భక్తులంతా భక్తితో నూనె సమర్పిస్తారు. ఈ 30 రోజుల్లో రెండుసార్లు వచ్చే ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు అత్యంత వైభవంగా జరుగుతాయి. 27వ రోజు 108 గంగాళముల కుడారై పాయసమును ఆరగింపు నివేదన చేసి గ్రామ ప్రజలందరికీ అందజేస్తారు. ఇట్టి కుడారై ప్రసాదం 200 లీటర్ల పా లు, 200 కేజీల పంచదార, 12 కేజీల నెయ్యి, 12 కేజీల జీడిపప్పు, 4 కేజీల కిస్‌మిస్‌తో ఎక్కడాలేని విధంగా చాలా అద్భుతంగా కుడారై ప్రసాదం తయారు చే ేసి స్వామివారికి, అమ్మవారికి నివేదిస్తారు. ఇట్టి ప్రసాదమును గ్రామ ప్రజలంతా స్వీకరిస్తారు. 13వ తేదీ కళ్యాణ మహోత్సవము, 14వ తేది పవళింపుసేవ, మహా అన్న ప్రసాదము, 15వ తేది వడిబియ్యం, ముగింపు అర్చనలు చాలా విశేషంగా, భారీ స్థాయిలో నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు గోవిందనామం పలుకుతూ పుర వీధుల్లో రథోత్స వ ఊరేగింపు కార్యక్రమాలను భజన కోలాటములతో కన్నుల పండువగా నిర్వహిస్తారు. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమే త శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణు గోపాల స్వామిఆలయంలో, రేవూరు గ్రామంలో వేం చేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో 30 రోజులపాటు ధనుర్మాస ఉత్స వాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.

# ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నేరేడుచర్ల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపైన కేంద్ర ప్రభుత్వం బయోగ్యాస్ ప్రయోగించడాన్ని ఖండిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు మాట్లాడుతూ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపైపోలీస్ లు బయోగ్యాస్ ప్రయోగించి దాడులు చేయడం సరైన చర్య కాదన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి బిక్షం, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్, లక్ష్మి, పావని, వినయ్కుమార్, రజాక్, నాగేంద్ర, యాదగిరి, దేవయ్య, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా దత్తజయంతి





హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 15, ప్రభాత వార్త

: సాయిబాబా మందిరం లో షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం దత్త జయంతిని అశేష భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటలకు సాయిబాబా దత్తాత్రేయ మూలమూర్తులకు పంచామృతాలతో అభిషేకం తోపాటు ఆలయ ప్రధాన అర్చకులు జానకిరామ శర్మ గారిచే అనఘా దేవి వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నా హారతి అనంతరం షిరిడి సాయి సమాజం అధ్యక్షులు త్రిపుర మల్ల అంజయ్య,కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆకుల రాము గార్లచే భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు వేల మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం 6 గంటలకు మల్లె,చామంతి, గులాబి పూలతో బాబా గారికి పుష్పార్చన కార్యక్రమం ను మహిళా భక్తులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి హుండీ లెక్కింపు బృందం ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించిన మహిళా భక్తులను సాయి సమాజం పెద్దలు అభినందించినారు. ఈ కార్యక్రమం లో పెద్దలు ఊరే వెంకయ్య, కొత్త శ్రీనివాసరావు గుండా రమేష్ బాబు,ఏలూరి రాంబాబు,కామిశెట్టి నందయ్య తండు సైదా రత్నం,వీర్లపాటి రమేష్,ఒరుగంటి నరసింహారావు పోలిశెట్టి నరసింహారావు మైలవరపు నాగేశ్వరరావు మహిళా భక్తులు ఆకుల రజని వంకాయల పద్మావతి, రాణి ఊరే ఇందిర ,వంకాయల లక్ష్మి తదితర సాయి భక్తులు పాల్గొన్నారు

# షెడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి



కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఒక షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు కోరారు. మండలంలోని అమీనాపురం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి ఆదివారం విచ్చేసిన రవిచంద్రను ఉప్పరపల్లి గ్రామ అయ్యప్ప స్వాములు కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సుమారు 50 మంది వరకు అయ్యప్ప స్వామి దీక్షలు తీసుకొని ఉన్నారని వారికి కుటీరము అందుబాటులో లేని కారణంగా రామాలయం ప్రాంగణంలో షెడ్డు నిర్మిస్తే తమకు అదే కుటీరంగా ఉపయోగపడుతుందని వారు రవిచంద్ర కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అయ్యప్ప స్వాములు పరిపూర్ణాచారి, కుమారస్వామి, రాజు, ఏకాంబరం, రాంబాబు, సందీప్ తదితరులు ఉన్నారు.




# తిరుమలగిరి లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ భూమి పరిశీలన

తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట భూమిని పరిశీలించారు గిలకత్తుల రాము గౌడ్ ఆధ్వర్యంలో నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ పరిశీలన చేశారు పరిటాల రవి గౌడ్ గౌడ్ తెల ంగా ణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ గిలకత్తుల రమేష్ గౌడ్ ప్రజా గాయకులు సాయి గౌడ్ నాతి వీరమల్లు గౌడ్ జలగం రామచంద్రంగౌడ్ మడిపల్లి అశోక్ గౌడ్ కారు పోతుల నరేష్ గౌడ్ గిల కత్తుల కిరణ్ గౌడ్ లేపాక్షి నరేష్ గౌడ్ ఉపేందర్ గౌడ్ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్ కడెం లింగయ్య బహుజన నాయకులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తుంగతుర్తి శాసన సభ్యులు . మందుల సామెల్ ఆదేశాలనుసారంతో 1వ వార్డు లో సి.సి రోడ్ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శంకర్ జనార్ధన్ లు ఒకటో వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు అనంతరం చైర్పర్సన్ అనసూయ మాట్లాడుతూ. తిరుమలగిరి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు నిర్మాణాలు జరుగుతాయి అన్నారు ఎమ్మెల్యే గారు సహకారంతో జిల్లాలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఎన్టీవీఎస్ దశాబ్ది సభ

గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్ టి వి ఎస్ ) దశాబ్ది ఉత్సవ సభను ఈ నెల 16న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్న నాయక్ తెలిపారు. మహబూబాబాద్ లోని యశోద గార్డెన్స్ లో నిర్వహించే ఈ సదస్సుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల, ప్రజా సమస్యల సాధనకై కృషి చేసిన ఎన్ టీవీఎస్ వ్యవస్థాపన జరిగి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మేధావులు ఈ సదస్సుకు తరలిరావాలని రామన్న నాయక్ విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం సూరపల్లి రవి-లక్ష్మీ, సాన్వి, ఆర్యనాధన్, సామ యాదిరెడ్డి-వైష్ణవి కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, గురుస్వాములు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము,, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహ్,



కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొందూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్, పాశం కృష్ణ తదితరులున్నారు.




## నూతన వధు వరులను ఆశీర్వదించిన ప్రముఖులు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు తండ శ్రీనివాస్-యాదమ్మల మొదటి కుమారుడు తండ మహేందర్ వివాహ వేడుకలు పుట్టపాకలోని ఎస్‌విల్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన వధు వరులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అందోజు శంకరాచారి, సీనియర్ జర్నలిస్టు గజవెల్లి వెంకటేశ్వర్లుగుప్తా, విద్యుత్ ఉద్యోగుల నాయకులు చుక్క గిరి, జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ ఒర్సు వెంకటేశం, టెస్లా మేనేజర్ వెన్‌రెడ్డి మనోహర్‌రెడ్డి, తెలంగాణ దాల్మియా సిమెంట్ మేనేజర్ లోడె రాజుగౌడ్, హెచ్.శ్రీకాంత్‌లు పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించారు.

# న్యాయ విద్యార్థుల రాష్ట్ర 2వ సదస్సును జయప్రదం చేయండి

చౌటుప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

న్యాయ విద్యార్థులు పౌర సమాజం-రాజ్యాం గం-అనే అంశంపసై ఈ నెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే న్యాయ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర అధ్యక్షులు బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యులు కొల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు చదువుతో పాటు వృత్తిలోని, సమాజంలోని, రాజ్యాంగంలోని మెలకువలు నేర్చుకోవాలని న్యాయవిద్యతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకుని వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఈ సదస్సుకు ఐలు సుప్రీంకోర్టు అడ్వకేట్ ఐలు ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్, నేషనల్ జ్యూడిషియల్ అకాడమీ



విశ్రాంత ప్రొఫెసర్ జి.మోహన్‌గోపాల్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు జెల్లా రమేష్, ఎండి.ఖయ్యూం పాషా తదితరులున్నారు.

## ఘనంగా రుద్రసేన యూత్ ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలో రుద్ర సేన యూత్ అసోసియేషన్ ప్రారంభోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాచీన శివాలయంలో యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూత్ లోగోని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజు, అధ్యక్షులు అంతటి లింగస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా జిట్ట కృష్ణ యాదవ్, జిట్ట జనార్ధన్, దేశగోని శ్రీనివాస్, గోద లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**చల్లూరు లో అయ్యప్ప స్వామి భక్తులకు సన్నిధానం షెడ్డు ఏర్పాటు చేస్తా. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నా. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

కఠిన దీక్షఅయిన అయ్యప్ప మాలధారణతో ఎంతో మేలు జరుగుతుందని, చల్లూరు శివారులో అయ్యప్ప స్వాముల కోసం సన్నిధానం ఏర్పాటు చేస్తానని, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం శ్రీ స్వామివారిని వేడుకున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని శివాలయంలో అయ్యప్ప స్వామి సమిష్టి మహా పడిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను కూడా అయ్యప్ప మాల ధారణ చేసి శబరిలో స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. పదునైనెంబడి 18 మెట్లపై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇంతకుముందు 108 కలశ పూజలు, భజన, పరిహారతి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమిష్టి మహా పడిపూజ గతంలో ఎన్నడు జరగని విధంగా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని సమీప గ్రామంలోని వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. శరణు ఘోషతో ప్రాంతమంతా మార్మోగింది. గురు స్వామి భక్తిని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో లంకోజు వెంకటేశం, నంగునూరు వెంకటేశం సామల రమేష్, బొంత సుధాకర్ గురు స్వాములు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్ మదర్ డైరీ మాజీ డైరెక్టర్ ఆర్కాల గాల్ రెడ్డి , రంగ నరేష్ గౌడ్ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బల్ల యాదేశ్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా ఆదివారం గుండు శ్రీశైలంగురుస్వామి అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహ, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

తుర్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వాసా లమర్రి గ్రామానికి చెందిన దుదుక రమ్య అనారోగ్యంతో మంాణించాదంతో మృతురాలి కుటు ంబాన్ని మాజీ సర్పంచ్ పోగుల ఆంజ నేయులు పరామర్శి ంచి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు సురేష్, గుజ్జ భాస్కర్, గుజ్జ మనోహర్, సూరంపల్లి మురళి, మెరుగు సతీష్, దుదుక బాబు, పర్వతం రాజు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. డిసెంబర్ 15 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా అశోక్ నాయక్ నియామకం

తుర్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా తుర్కపల్లి మండలం పెద్దతండ కు చెందిన ధనావత్ అశోక్ నాయక్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ,తుర్కపల్లి మండల అధ్యక్షుడు శత్రు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# నేటి నుండి గార్ల శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు

**- 8దశాబ్దాలకు పైబడి వెలసిన శ్రీక్ష్మీనారాయణస్వామి ఆళ్వార్లు**

**- ఈనెల16 నుండి జనవరి14 వరకు ధనుర్మాసోత్సవాలు**

*గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచిన గార్ల శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలను ఈనెల 16వతేదీ నుండి జనవరి 14వతేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు అన్నిసన్నాహాలు చేస్తున్నారు. సూర్యుడు ధనురాశిలో ప్రవేశించడంతో ఆ ధను సంక్రమణ ముహూర్తంలోనే పవిత్ర ధనుర్మాస వ్రతం ఆరంభమౌతుంది. 'మాసానాం మార్గశిరోహం' మాసాలతో మార్గశిర మాసాన్ని నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ప్రకటించాడు. మార్గం అంటే దారి భగవానుడే అనే అచంచల విశ్వాసాన్ని పెంపొందింప చేసే ఇహపరాలలో కైంకర్య భాగ్యం ఇచ్చేది. మార్గశిర వ్రతం ఈ మాసం పరమ పవిత్రమైంది. ఈ కాలంలో మనం చేసే దైవసాధన ఉత్తమోత్తమ ఫలితాలను ఇస్తుంది. గోదాదేవి శ్రీకృష్ణభగవానుని పొందడం కోసం ఈమాసంలో తిరుప్పావై (ధనుర్మాస) వ్రతం ఆచరించింది. దేశంలోనే అరుదుగా ఉండే లక్ష్మీనారాయణస్వామి దేవాలయాలలో 8దశాబ్దాల క్రితం గార్లలో ఈ దేవాలయం వెలియడం విశేషం. గార్ల పట్టణ నడిబొడ్డున శ్రీవెంకటేశ్వరస్వామిని ప్రతిష్టించేందుకు దేవాలయాన్ని నిర్మించగా ఒకభక్తునికి దర్శనమిచ్చి కొత్తగానిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించరాదని స్వామి విముఖత వ్యక్తం చేయగా స్వామివారి అనుగ్రహం మెరకు ప్రతిష్ట నిలిచిపోయింది. ఇదే సమయంలో గార్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో యాదవ కులానికి చెందిన భక్తురాలు బంకుమల్లమ్మ గృహనిర్మాణానికి పూనుకోగా ఆ త్రవ్వకాలలో సుందరమైన విగ్రహాలు లభ్యమయ్యాయి. వాటిని లక్ష్మీనారాయణస్వామి,ఆళ్వార్లుగా గుర్తించి కాండూరి నరసింహచార్యుల ఇంటి వద్ద ఉంచి కొంత కాలం ధూప, దీపా నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. గార్ల పట్టణ ప్రముఖులు మాటేటి వరవరరావు దంపతులు శ్రీగోదాదేవి అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపనకు నడుం బిగించారు. స్థానికంగా విరాళలు సేకరించి అప్పటి ఆలయ అర్చకులైన కాండూరినరసింహచార్యులు, భక్తుల సలహా సహకారంతో లక్ష్మీనారాయణస్వామి,భూదేవి, నీలాదేవి, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను తెప్పించి ఆలయంలో ప్రతిష్టించారు. కొంతకాలం తదుపరి శిధిలమవుతున్న ఈ దేవాలయాన్ని పట్టణ వర్తకప్రముఖులు పుల్లఖండం సత్యనారాయణ ఆలయ మండపం కప్పుడు స్లాబు, ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ళు వేయించి తనభక్తిని చాటుకున్నారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో మార్గశిర మాసంలో ధనుర్మాస ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేస్తు భోగినాడు కళ్యాణం, చైత్రశుద్ధి పౌర్ణమినాడు శ్రీలక్ష్మీనారాయణస్వామి కళ్యాణం, ఉగాదినాడు పంచాంగ శ్రావణం, ఈశ్రావణమాసంలో గోదాలక్ష్మీకి లక్షలక్ష్మీ కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడం అనావాయితీ.

**ఆలయ విశేష కార్యక్రమములు:**

కోరుకున్న భక్తులకు కొంగు బంగారమైన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 16న సోమవారం ఉ.గం.4.52లకు ధనుర్మాసంఆరంభం. ఉ.గం. 8:30లకు హనుమాన్ చాలిసా 41పర్యాయములు తీర్థప్రసాద వినియోగం. 27న శుక్రవారం ఉ.గం.10:30లకు గోదాలక్ష్మీ అమ్మవారవారికి మహిళలచే సామూహిక లక్ష్మీ సహస్రనామా కుంకుమ(కలశ) పూజలు. జనవరి1న బుధవారం ఆంగ్ల సంవత్సరాది స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, 8న బుధవారం రాత్రి 6గంటలకు గోదాలక్ష్మీ అమ్మవారికి భక్తిశ్రద్దలతో దీపోత్సవం. 10న శుక్రవారం ముక్కోటి ఏకాదశి (వైకుంట ఏకాదశి) సందర్భంగా తెల్లవారు జాము 5గం.ల నుండి భక్తులకు ఉత్తరద్వార దర్శనము. ఈరోజు నుండి 12వ తేది వరకు అద్యయనోత్సవములు. 12న ఆదివారం రాత్రి 6గం.లకు పరమపదోత్సవం. 13న సోమవారం ఉగం. 10:30లకు గోదారంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపబడును. 14న మంగళవారం మకర సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాసోత్సవములు ముగుస్తాయని వంశపారంపర్య ఆలయ అర్చకులు శ్రీకాండూరి లక్ష్మీనారాయణ చార్యులు తెలిపారు. ఈ ధనుర్మాసంలో సూర్యోదయానికి ముందుగా నిద్రలేచి బ్రహ్మ మూహూర్తంలో శ్రీమహవిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారని, అందుకు పురాణాల ప్రకారం ఈమాసానికి సౌరమానంలో విశేష ప్రాదాన్యత ఉందని తెలిపారు. సకల భక్తులకు వేరువేరు దేవతలున్నా లక్ష్మీ అక్కరలేదను అనువారు ఎవరుండరని, సిరిసంపదలు, మంగళసౌభాగ్యములు ప్రసాదించేది లక్ష్మీఅమ్మవారేనని, లక్ష్మీదేవి అమ్మవారికి ప్రీతికలిగించు యజ్ఞములు, పూజలు, నిర్వహిస్తు శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చుట్టు 11ప్రదక్షణలు చేసి మనసులో కోరికలు కోరుకుంటే అనుగ్రహిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ధనుర్మాస వ్రత నెలరోజులు భక్తులు గోత్రనామాలతో పూజలు జరుపబడునని, అమ్మవారికి చీరలు సమర్పించు భక్తులు ఒకరోజుముందుగా ఇవ్వాలని, భక్తులు ఈధనుర్మాసోత్సవాలకు అధికసంఖ్యలలో పాల్గొని దేవుణి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.



# మారేపల్లి శేఖర్ చర్చి ఫాదరా? ఆర్టీసీ వెల్ఫేర్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నా ?

*డిసెంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :*

మారేపల్లి శేఖర్ వరంగల్ డిపో కండక్టర్. ఇతను సుమారుగా 20 సంవత్సరాల నుండి గిబిళీళిగిది ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మరియు వరంగల్ రీజనల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీకి ఇంచార్జ్ ని అని చెప్పు కుంటూ , వరంగల్ రీజియన్ లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ నాయకులపై తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాడు , ఇతను రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో వరంగల్ రీజియన్ నుండి రాష్ట్ర నాయకత్వానికి ప్రాతినిధ్యం ఎవరికి ఇవ్వకుండా తను ఒక్కడే నిరంకుశంగా గత 20 సంవత్సరాల నుంచి అజమాయిషీ చలాయిస్తూ ఇక్కడ ఉన్న రీజినల్ కమిటీ లను సమూలంగా ఏకపక్షంగా తొలగిస్తూ కొత్త కమిటీలను నియమిస్తూ పాత కమిటీ సభ్యులను సంపూర్ణంగా తొలగిస్తూ తను మాత్రం గత 20 సంవత్సరాల నుండి ఇక్కడ తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాడు. అసోసియేషన్ చెప్పుకొని ఇతను కండక్టర్ అయినప్పటికీ వివిధ బస్టాండ్లలో సూపర్వైజర్ గా ఓడి డ్యూటీలు పొందుతూ రాంపూర్ లో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ ఏరియాలో సొంతగా క్రిస్టియన్ చర్చిని నిర్వహిస్తూ దానికి పాస్టర్ గా వ్యవహరిస్తూ పేద మహిళలు పేద కుటుంబాల నుండి చెందాల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ తన ఆస్తులు కూడా పెట్టుకుంటున్నాడు, నేను ఎస్సీ ఎస్టీ నాయకుడిని అని చెబుతూ పాస్టర్ గా చర్చిలను నిర్వహిస్తూ నేను ఎస్సీ ఎస్టీలకు నాయకున్ని అని అజామహేసి చేస్తూ ఈ వరంగల్ రీజన్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ నాయకులలో విభేదాలు సృష్టిస్తూ రాష్ట్ర కమిటీని కూడా తప్పుదారి పట్టిస్తున్నాడు , ఇతను పాస్టర్ గా చర్చిలు నిర్వహించే అతను ఎస్సీ ఎస్టీ సభ్యుడు ఎలా అవుతాడు తెలియాల్సి ఉన్నది , టి జి ఎస్ ఆర్ టి సి మేనేజ్మెంటును తను రాష్ట్ర నాయకుడిని అని తప్పుదారి పట్టిస్తూ తను క్రిస్టియన్ పాస్టర్ అయినప్పటికీ ఇక్కడున్న ఎస్సీ ఎస్టీ నాయకులను మరియు ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇతనికి ఎస్సీ ఎస్టీ సంఘానికి ఎలాంటి సంబంధం ఉందో తేల్చాల్సిన అవసరం ఉంది అని, అలాగే మారేపల్లి శేఖర్ ఎస్సీ నా, ఎస్టీ నా, లేక బీసీన అనేది ఆర్టీసీ వరం గల్ రీజినల్ యాజమాన్యం కూడా తేల్చవలసి ఉందని పై పూర్వ రీజనల్ కమిటీ నాయకులైన బట్టు స్వామి, తోట శ్రీనివాస్, గడ్డం తిరుపతి, ఆకారపు మురళి, మూడు రమేష్, తదితరులు బహిరంగ లేక విడుదల చేసిన వారిలో ఉన్నారు. మారేపల్లి శేఖర్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాత్రమేఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్మారేపల్లి శేఖర్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాత్రమేనని అన్నారు. పై పూర్వ రీజినల్ కమిటీ ఆరోపణలలో వాస్తవం లేదని వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అంటూ వారు చేసిన అభియోగం తప్పని, ఏదైనా సమస్యలు ఉంటే రాష్ట్ర కమిటీకి తెలియజేయాలని, బహిరంగంగా పత్రికల్లోకెక్కడం మంచిది కాదని ప్రభాతవార్త ద్వారా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ తెలియజేశారు.

# ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీసేందుకు కొత్త సంఘాల ఏర్పాటు

*ఐనవోలు, ప్రభాతవార్త*

రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయడానికి కొత్త సంఘాల ఏర్పాటుతో సంఖ్యా బలం చూపించుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారని తెలంగా ణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మ ల్లయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కొన్నేళ్ల నుండి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన స మస్యలను పరిష్కరించలేని సంఘాలు ఉండడంతో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసో సియేషన్ సంఘంగా స్థాపించు కున్నట్లు పేర్కొన్నారు.అందులో మండల సర్వేయర్స్,ఎంపీ ఎస్వో లు, సీనియర్ సహాయకులు, గి ర్ధవర్లు, జూనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు,టైపి స్టులు ,స్టేనో కం టైపిస్టులు, ప్రభుత్వ డ్రైవర్లు, రికార్డ్ సహాయకులు, ఆఫీస్ సబార్డినెట్లు, వాచ్ మెన్ లు ఉన్నారని తెలిపారు. కొంతమంది ఉన్నతాధికారులు రెవెన్యూలో అందరం ఒక్కటిగా ఉందామని అంటూనే వాళ్లకున్న సంఘాలు రెవెన్యూలో చాలవు అన్నట్లుగా మళ్లీ కొత్త సంఘం నయాబ్ తా సిల్దారులను కలుపుకొని ఏర్పా టు చేయడంలో అంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలని కోరారు. నాన్ గెజిటెడ్ సంఘాన్ని సమిష్టి కృషితో స్థాపించుకొని ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తుంటే కొంతమంది గెజిటెడ్ ఉద్యోగులు తెలంగాణ రె వెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ను విచిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని వివరిం చారు. జిల్లాల పునర్విభజన జీవో 317, జీవో 81 వల్ల రాష్ట్రంలో అందరి ఉద్యోగాలతో పాటు రెవెన్యూ ఉద్యోగులు కూడా నష్టం జరిగిన మాట వాస్తవమని పేర్కొ న్నారు. వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్గా క్రమబద్ధీకరణ కాపాడిన ఉద్యోగుల సమస్యల వారిని సూ పర్ న్యుమరి జూనియర్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేసినారు వారి ని వెంటనే రెగ్యులర్ జూనియర్ అ సిస్టెంట్ గా అప్గ్రేడ్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్ర కటనలో పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో అనుభవమున్న వీఆర్వోలను ఇతర శాఖలకు కేటాయించిన వారిని ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా మళ్లీ గ్రామానికి రెవెన్యూ అధికారితో పాటు వీఆర్ఏలను సైతం ని యమించాలన్నారు.ప్రభుత్వ భూ ములు ఆస్తుల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట నష్టం ,ఇల్లు కూలడం ,వ్యక్తులు మరణించడం వంటి ఏ నష్టం వాటి ల్లిన వెంటనే ఉన్నతాధికారులకు తగు సమయంలో సమాచారం ఇచ్చుటకు వీలుగా ఉంటుందని పేర్కొన్నా రు. వీఆర్ఏ నుండి జూనియర్ అసి స్టెంట్ గా క్రమబద్ధీకరణ లో భాగం గా 60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల ను ఏ శాఖకు కేటాయించకుండా రెవెన్యూ శాఖలో ఉండబడిన వారి వారసులను గ్రా మ రెవెన్యూ అసిస్టెంట్గా నియమిం చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నా రు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల లో భాగంగా జిపిఎస్ తొలగించి జిపిఎఫ్ పద్ధతిని అమలు చేసి కొన్ని మండలాల్లో నయాబ్ తాసిల్దార్లు కు రావలసిన ఇంక్రిమెంట్ సలిడార్ లీవ్స్ ఉద్యోగి దరఖాస్తు చేసుకున్న కూడా ఏవో సాకులు చెప్పి ఇబ్బందులు గురి చేస్తున్నా రని తెలిపారు. ఉద్యోగులకున్న హక్కులను కాలరస్తున్నారని వెంటనే ఇంక్రిమెంట్స్ సాలిడేర్ లీవ్స్ బిల్లులు చేసి ట్రెజరీ కార్యాలయంకు పంపాలని డిమాండ్ చేశారు. రెవె న్యూ ఉద్యోగులకు ఐక్యత ఎంత ముఖ్యమో ఆత్మగౌరవం అంతే ము ఖ్యమన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా కేవలం ఆ త్మగౌరవం కోసమే పోరాడిన సంగతి అందరికీ విధితమేనని ఆత్మకూర్మం అనేది వ్యక్తులతో పాటు సంఘానికి కూడా అంతే ముఖ్యమన్నారు. అం దుకుగాను రెవెన్యూ ఉద్యోగులం దరూ ఒకే సంఘముగా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించు కుందామని ఆయన

# విద్యార్థులను పాపం అనని జ్యోతిరావుపూలే ప్రిన్సిపాల్

**-రెండుగంటల పాటు చలిలోనే వీక్షించిన విద్యార్థులు, తల్లిదండ్రులు**

**-ఆలస్యంగా వచ్చినందుకే పనిష్మెంట్ అంటున్న ప్రిన్సిపాల్**

**-కలెక్టర్ ఆదేశాలతో గేటు తెరిచిన సిబ్బంది**

*ఖానాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని వజినెపల్లి గ్రామంలో నెక్కొండ మండలానికి చెందిన మహాత్మగాంధీజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో రెండో ఆదివారం కావడంతో తమ పిల్లలను చూసుకునేందుకు వచ్చిన తల్లిదండ్రులు కాసేపు ఆరుబయట సరదాగా గడిపి పిల్లలను సాయంత్రం సమయంలో అరగంట సమయం ఆలస్యంగా వచ్చినందుకు రెండు గంటల పాటు చలిలోనే పిల్లలు వారి తల్లిదండ్రులు నిరీక్షించిన సంఘటన జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే ప్రతి నెల రెండో శనివారం పిల్లల తల్లిదండ్రులు వచ్చి చూసుకోవాల్సి ఉండగా ఆరోజు ప్రభుత్వపరమైన కార్యక్రమం ఉండటంతో ఆదివారం కావాలని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మెసేజ్లు పంపించారు. తమ పిల్లలను చూసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు వారి పిల్లలతో ఆరుబయట కాసేపు ముచ్చటించుకొని ఆలన పాలన అడిగి తిరిగి తీసుకొచ్చే సమయానికి ఆలస్యం అయిందని పాఠశాల విద్యార్థులను అనుమతించేదే లేదని, ఉపాధ్యాయురాలు ఖరాకండిగా సమాదానం చెప్పడంతో కంగుతిన్న తల్లిదండ్రులు ఇదేంటి మేడం అని మరో మారు ఈ విధంగా జరుగకుండా చూసుకుంటామని క్షమించాలని ప్రాదేయపడిన కూడా అనుమతించకుండా రెండు గంటల పాటు వేచి ఉన్నారు. జ్యోతిరావుపూలేబాలికల పాఠశాల ముందు జనం పెద్దమొత్తంలో కానరావడంతో అటుగా వెలుతున్న పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది విషయం ఏమిటని తెలుసుకోగా పిల్లల తల్లిదండ్రులు విషయం చెప్పారు. పాఠశాల సిబ్బందితో పోలీస్ సిబ్బంది మాట్లాడి బాగా చలిగా ఉంది పిల్లలను లోనికి తీసుకోవాలని వారు కోరిన కూడా ఏమి పట్టనట్లు వ్యవహరించారు. అసలుకే రోజు బాగా లేవు చలివిపరీతంగా వేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాదేయపడిన కూడా పాఠశాల ప్రిన్సిపాల్ చలించలేదు. విద్యార్థులు చలిలో వణుకుతున్న విషయం జిల్లా కలెక్టర్ సత్యశారదకు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్పలతకు విషయం తెలుపడంతో జ్యోతిరావుపూలే ప్రిన్సిపాల్పై మండిపడ్డారు. రెండు గంటల పాటు పిల్లలను చలిలో ఉంచడం ఏమిటని ప్రిన్సిపాల్పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లలను వెంటనే లోనికి అనుమతించి జరిగిన విషయంపై పూర్తి వివరణ అడిగారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యశారదకు, డీటీడబ్ల్యూవో పుష్పలతకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలతో కనీసం 15 రోజులకు ఒకసారైన కూడా ఫోన్లో మాట్లాడనివ్వరని మాట్లాడాలని ఫోన్ చేసినా కూడా దురుసుగా సమాదానం చెప్పి ఫోన్ పెట్టాస్తారని తల్లిదండ్రులు తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో గ్రూప్2 పరీక్షలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

ఆదివారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రారంభం అయ్యాయి. భువనగిరి పట్టణంలోని ట్రైమ్స్, యూనిటీ, వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి సి సి కెమెరా లను, అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ లను నిశితంగా పరిశీలించారు . నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 6078 మంది అభ్యర్థులకు గాను, 2971మంది హాజరు కాగా, 3107 మంది గైర్హాజరు అయ్యారని అన్నారు. మధ్యాహ్నం సెషన్ లో మొత్తం 6078 అభ్యర్థులకు గాను 2961 హాజరు కాగా, 3117 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.



## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### ప్రిన్సిపాల్ విధులలో లేకపోవడంతో ఆగ్రహం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ విధులలో లేపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతితో వెళ్లాలని అన్నారు. వంటగది, నిత్యవసర సరుకులను, వండిన వంటకాలను పరిశీలించారు, ప్రతిరోజు వంటకాలు ఇదే విధంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను ఆదే శించారు. చదు వుతున్న విద్యా ర్థులపై ప్రత్యేక దృష్టి సారి ంచాలని అన్నా రు. అనంతరం విద్యా ర్థులు చదువుతున్న క్లాస్ రూమ్ కి వెళ్లి చదువుతున్న తీరును పరిశీలించారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టుపై బోధన చేస్తూ బోర్డుపై వివరి ంచారు. రెసిడెన్షియ ల్ స్కూల్లో పూర్తి కాకుండా ఉన్న డార్మెటరీ హాల్ ను పరిశీలిం చి త్వరితగతిన పూర్తి చేయాల ని సంబంధి .త అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిధులు లేక పనులు ఆగిపోయాయని కలెక్టర్ కు వివరించగా వెంటనే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షినితో మాట్లాడి పరిస్థితులను వివరించి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు . ఈ కార్యక్రమం లో జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టుపెడుతున్న మోడీ

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు దేశ భవిష్యత్తు కోసం పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. కార్పోరేట్లకు కారు చౌకగా అమ్మకానికి పెడుతున్నారన్నారు. దేశంలో కుల, మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల్లో వైశ్యామ్యాలను సృష్టిస్తున్నారన్నారు. దేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రాంతీయ, మత ఉద్యమాలను తెరపైకి తీసుకు వస్తున్నారన్నారని, దీన్ని సిపిఎం సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్నారు. బిజెపి విధానాలపై కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉంటుందో సమాదానం చెప్పాలన్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలపై సుదీర్ఘ చర్చ జరిపి ఉద్యమ కార్యాచరణను తయారు చేయాలన్నారు. బిజపి విధానాలపై కాంగ్రెస్ మౌనంగా ఉన్నా సిపిఎం చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజల పక్షాన సిపిఎం నిరంతర పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలు మాట్లాడుతూ దేశంలోని అనేక పరిశ్రమలు ఒకవైపు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని, మరోవైపు మైసీ జల కాలుష్యం ప్రజలను పట్టి పీడిస్తున్నా పాలకులకు పట్టనట్లుగా వ్యవహారిస్తు న్నాయన్నారు. కాలుష్య నిరవాణకు జిల్లాలో ఎస్టీపి ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం తప్పా ప్రజా సమస్యలపై చర్చించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పులను కప్పి పుచ్చుకోవడం కోసం కొత్త సమస్యలను సృష్టిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మంగ నర్సింహులు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, మేక అశోక్‌రెడ్డి, దాసరి పాండు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు మోత్కూర్ నరహరి, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, బండారు నర్సింహా, మండల, పట్టణ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఎండి.ఖయ్యూంపాషా, సిర్పంగి స్వామి, పెంటయ్య, గోశిక స్వామి, బీమిడి ప్రభాకర్‌రెడ్డి, తోర్పునూరి రమేష్, యానాల శేఖర్‌రెడ్డి, మద్దెల రాజయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, కృష్ణ, దయ్యాల నరసింహా, బోలగాని జయరాములు, పల్లె మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.










## గ్రూప్2 పరీక్షలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మొదటి పేజి తరువాయి..



ఆ పరీక్ష కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు, హాజరైన ,గైర్హాజరైన అభ్యర్థుల వివరాలను చీఫ్ సూపరింటిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు సైతం ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సైతం తనఖి అక్కడ వివరాలను చీఫ్ సూపరింటిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూ౭ 2 పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షల సందర్భంగా పోలీసు, రెవెన్యూ, తదితర శాఖల అధికారులకు కేటాయించిన విధులను తూ.చా తప్పకుండా పాటించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .మొదటిరోజు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*భువనగిరి ,డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

సోమవారం గ్రూప్ 2 పరీక్షలు ఉన్నందున కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం కోసం జిల్లా ప్రజలెవరు కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఆ ప్రకటనలో కోరారు.

